# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | ఆదివారం, 15- సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 46 | పేజీలు 08 | వెల : 6/-


## కేసీఆర్, కేటీఆర్ నాలుకలు కూడా కోస్తాం..

### కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తమ నాయకుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తిడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాళ్ల నాలుకలు కోస్తారని ఆ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. కేటీఆరే కాదు ఆయన బాబు కేసీఆర్ నాలుక కూడా కోస్తామని హెచ్చరించారు. రేవంత్ పై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో జగ్గారెడ్డి ఈమేరకు స్పందించారు. ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ ను చెడగొట్టాలని చూస్తున్నారంటూ బీఆర్ఎస్ పై మండిపడ్డారు. వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని డిస్టర్బ్ చేయాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని విమర్శించారు. పోలీసులు వినాయక నిమజ్జనం బందోబస్తు చూసుకోవాలా? లేక బీఆర్ఎస్ నేతల పంచాయతీ చూసుకోవాలా? అని ప్రశ్నించారు. అరెకపూడి గాంధీ, కౌశిక్ రెడ్డిల గొడవ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని అన్నారు. హరీశ్ రావు నీకు సిగ్గుందా? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత ప్రాంతీయతత్వాన్ని ఎందుకు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తాతలు విజయనగరం నుంచి వచ్చారని చెప్పారు. అధికారం పోయిన తర్వాత కేటీఆర్ కు, బీఆర్ఎస్ నేతలకు ఏమీ అర్థం కావడం లేదని%% అందుకే రోడ్లపై పడుతున్నారని ఎద్దేవా చేశారు. పార్టీలు మారిన నేతలకు కండువాలు కప్పే సాంప్రదాయం ఉమ్మడి ఏపీలో ఉండేది కాదని%% కేసీఆర్ సీఎం అయిన తర్వాత ఈ సాంప్రదాయానికి తెర లేపారని విమర్శించారు. 2014-18 మధ్య కాలంలో కాంగ్రెస్ కు చెందిన నలుగురు ఎంపీలు, 25 మంది ఎమ్మెల్యేలు, 18 మంది ఎమ్మెల్సీలు బీఆర్ఎస్ లో చేరినప్పుడు ఆ పార్టీ నేతలు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. పార్టీ మారిన నేతలకు కేసీఆర్ మంత్రి పదవులు ఇచ్చారని దుయ్యబట్టారు. పార్టీ ఫిరాయింపులకు కేసీఆర్ ఆద్యుడని, కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన రోజే రాజకీయాల్లో విలువలు నశించాయని చెప్పారు.



## పేద ప్రజల కడుపు కొట్టడానికి సీఎం అయ్యావా..?

### రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పేద ప్రజల కడుపు కొట్టడానికి ముఖ్యమంత్రి అయ్యావా..? అని రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ్ నగర్‌లో కొద్ది రోజుల క్రితం పేదలు, దివ్యాంగులకు చెందిన 75 ఇండ్లను రేవంత్ సర్కార్ నేలమట్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కేటీఆర్ మాట్లాడారు. పేదవాళ్లు అనే సోయి లేకుండా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా.. ఈ ఏడాది ఆగస్టు 29న తెల్లవారుజామున 3 గంటలకు 75 ఇండ్లను నేలమట్టం చేశావు. దివ్యాంగులనే ఇంకితజ్ఞానం లేకుండా వారి నివాసాలపైకి బుల్డోజర్లను పంపి ఇండ్లను కూల్చేశావు. పాలమూరు బిడ్డల ఆశీర్వాదంతోనే సీఎం అయ్యాను.. నేను పాలమూరు బిడ్డను అని పదేపదే చెబుతావు. మరి పేద ప్రజల కడుపు కొట్టడానికి సీఎం అయ్యావా..? అసలు దివ్యాంగుల ఇండ్లను ఎందుకు కూలగొట్టాల్సి వచ్చిందో ఒక్క కారణం చెప్పగలరా..? అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. గవర్నమెంట్ జాగాలో ఇల్లు కట్టుకుంటే.. అలాంటి స్థలాలకు చిత్తశుద్ధితో కేసీఆర్ ప్రభుత్వం 58, 59 జీవో కింద రెగ్యులరైజ్ చేశాం. పేదవాళ్లకు లక్షల పట్టాలు అందజేశాం. జీవో 59 కింద 120 గజాల స్థలం కంటే ఎక్కువ ఉంటే.. నామమాత్రపు ఫీజుతో రెగ్యులరైజ్ చేశాం. మీరేమో దివ్యాంగులను రోడ్డు మీద పడేసి.. వాళ్ల గోస పుచ్చుకున్నారు. ఆ పేదలకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పది రోజుల పాటు అండగా ఉన్నారు. వాళ్లను శిబిరానికి తరలించి ఆదుకునే ప్రయత్నం చేశారు. రేవంత్ రెడ్డి నీకు సంస్కారం ఉంటే, పేదల పట్ల ప్రేమ ఉంటే.. వెంటనే ఆ 75 మందికి డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించు. ఏ అధికారులైతే అక్రమంగా, అన్యాయంగా దివ్యాంగులను రోడ్ల మీద పడేశారో వారిపై చర్య తీసుకో. గతంలో నీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పట్టాను చిత్తు కాగితలం చూసి, విలువ ఇవ్వని అధికారులపై చర్య తీసుకో.. వారిని సస్పెండ్ చేస్తావో, సర్వీసు నుంచి తొలగిస్తావో.. దమ్ముంటే ఏదో ఒక నిర్ణయం తీసుకో అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## 20న కేబినెట్ భేటీ

### కొత్త రేషన్ కార్డులపై విధివిధానాలు?

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్ లోని అంబేద్కర్ సచివాలయంలో ఈ నెల 20 న సాయంత్రం 4 గంటలకు సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ మేరకు శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, ఈ భేటీలో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈ భేటీలో భాగంగా రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన న ష్టంపై చర్చ జరుగనుండగా, అదేవిధంగా కేం ద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారంపై చర్చించే అవకాశం ఉన్నట్లుగా తెలిసింది. ని ధుల కేటాయింపుతో పాటు రాష్ట్రంలో వరద న ష్టం, జిల్లాల వారీగా ఎన్ని నిధులు ఇవ్వాలన్న అంశంతో పాటు ధరణి స్థానంలో కొత్తగా తీ సుకొచ్చిన భూమాత పోర్టల్‌పై కేబినెట్ నిర్ణ యం తీసుకునే అవకాశం ఉన్నట్లుగా తెలు స్తోంది. మూసీ ప్రక్షాళన వేగవంతంపై చేపట్టాల్సిన చర్యలు, స్థానిక సంస్థల ఎన్నికలు, కులగణనపై ఇటీవల రాష్ట్ర హైకోర్టు వెలువరించిన తీర్పుపై మంత్రి మండలి చర్చించనున్నట్లుగా తెలుస్తోంది. ఇక నామినేటెడ్ పోస్టుల భర్తీతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుకు చేయాల్సిన కసరత్తుతో పాటు రీజనల్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ మార్పులపై కూడా చర్చ జరిగే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. 'హైడ్రా'కు చట్టబద్ధత, జీహెచ్ఎంసి, హెచ్ఎండి పరిధిలో బిల్డింగ్ అనుమతులు, ఎన్‌ఓసి జారీలో హైడ్రాను భాగస్వామి చేయడం వంటి విషయాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్లుగా తెలిసింది. రైతు రుణమాఫీ, రైతుభరోసా పథకం అమలు విధి, విధానాలు, కొత్త రేషన్ కార్డులపై కేబినెట్‌లో చర్చించనున్నట్టుగా సమాచారం. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 100 కొత్త పంచాయతీలు ఏర్పాటుకు కూడా నిర్ణయం తీసకునే అవకాశం ఉన్నట్లు తెలిసింది.



## సింగరేణి లాభాల వాటా పంపిణీ ఆనవాయితీ మారేనా..!



5లో..

## హ్యాట్రిక్ విక్టరీతో ఆశీర్వదించండి

### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ:** కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రజాసేవ చేసేందుకు తనను ఆశీర్వదించిన ప్రజలు హర్యానాలోనూ బీజేపీకి 'హ్యాట్రిక్' విజయాన్ని అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోరారు. హర్యానా ప్రజల ఉత్సాహాన్ని చూస్తే బీజేపీని తిరిగి గెలిపించాలనే కృతనిశ్చయంతో ఉన్నట్టు చెప్పగలనని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కురుక్షేత్రలో జరిగిన ర్యాలీలో మోదీ శనివారంనాడు పాల్గొని ప్రసంగించారు. రైతులు, పేదలు, యువకులు, మహిళలకు లబ్ధి చేకూర్చేందుకు కేంద్రం ఇటీవల తీసుకున్న పలు నిర్ణయాలను మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. "లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపై రైతులు, పేదలు, యువకులు, మహిళలకు లబ్ధి చేకూర్చేందుకు భారీ నిర్ణయాలు తీసుకుంటామని నేను వాగ్దానం చేశాను. ఇంకా 100 రోజులు కూడా పూర్తికాకుండానే రూ.15 లక్షల కోట్ల పథకాలను మా ప్రభుత్వం ప్రారంభించింది. పేద కుటుంబాలకు 3 లక్షల పక్కా గృహాలకు ఆమోదం తెలిపాం' అని మోదీ తెలిపారు.

మిగతా 8లో..

## గల్ఫ్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటామని తెలంగాణ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసింది. గల్ఫ్ కార్మికుల కోసం తీసుకోవాల్సిన చర్యలపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నేతలతో ఈ రోజు సమావేశం జరిగింది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ వినోద్ పాల్గొని, గల్ఫ్ బాధితులకు సంబంధించిన 5 అంశాల గురించి చర్చించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం గురించి అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఒక సలహా కమిటినీ ఏర్పాటు చేయాలని.. అందులో గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులను సభ్యులుగా నియమించి, వారి కోసం జీవో విడుదల చేయాలని సూచించారు. హైదరాబాద్ ప్రజా భవన్‌లో ప్రతి మంగళవారం , శుక్రవారం ప్రజావాణిలో గల్ఫ్ కార్మికుల కోసం "ప్రవాసి ప్రజావాణి" నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఈ నెల 20 వ తేదీ నుంచి గల్ఫ్ కోసం ప్రత్యేక కౌంటర్ ప్రారంభిస్తామని తెలిపారు. గురుకుల పాఠశాలలు, కళాశాల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు.. వీటిలో చదవాలని అనుకునే వారికి 100 శాతం అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు



తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 7 డిసెంబర్ 2023 నుంచి గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. గతంలో చనిపోయిన వారి కుటుంబాలకు మానవతా దృక్పథంతో లక్ష రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
15-09-2024
2

## మెరిట్ విద్యార్థులకు జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా పారితోషకం





టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఎన్నారై ఫౌండేషన్ ఆధ్వర్యంలో బయ్యన బాబురావు , బండి నాగేశ్వరరావు ,రామకృష్ణ ఆధ్వర్యంలో నల్లమోతు కిషోర్ కుమార్ తండ్రి శేషయ్య సహకారంతో గవర్నమెంట్ ఉన్నత పాఠశాల నాగులవంచలో 2024 మార్చి పదవతరగతి పరీక్షలలో 9.5 జిపిఏ సాధించిన ఉమార్చన,బి.వెంకటసాయిలకు జిల్లా అదనపు కలెక్టర్ మధు సూధన్ నాయక్ చేతుల మీదుగా ఒక్కో కొరికి రూ.20 వేల రూపాయలు చొప్పున ఖమ్మం స్వర్ణభారతి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో అందజేయడంజరిగింది. ఈ పారితోషికం ఉన్నత చదువులకు ,ఇతర సదుపాయాలకు ఉపయోగించాలని అతిథులు కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖా ధికారి సోమశేఖర్ శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వర్లు , విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రఘునాధపురంలో ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన

టైమ్స్ ఆఫ్ వార్త - రాజాపేట



యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథ పురం గ్రామంలో మర్కుకు శ్రీ శ్రీ శ్రీ యతివర భావానంద భారతి స్వామి వారి అనుగ్రహంతో, శ్రీ విశ్వనాథ గురుదేవుల ఆశీస్సులతో,శ్రీ అదరాసు శ్రీధర్ శర్మ వారి పర్యవేక్షణలో, పాండురంగ ఆశ్రమం కేంద్రంగా నిర్వహిస్తున్న ,శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని, గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలో భాగంగా, రఘునాధపురం భగత్సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో, భాద్ర పద మాసం గురువారం ఏకాదశి పర్వదినాన్ని పునస్కరించుకొని, ఉదయం ప్రియ భగవత్ భక్తులందరూ కోరికలు తీర్చే, శ్రీదేవి, భూదేవి సమేత, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి, రామాలయం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు శివాలయం నుండి ప్రధాన వీధుల గుండా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు,అత్యంత వైభవముగా రామ నామ మంత్రాన్ని ఘనంగా జపిస్తూ నగర సంకీర్తన చేయడం జరిగింది. భగవత్ భక్తులందరూ అధిక సంఖ్యలో నగర సంకీర్తనలో పాల్గొని అద్భుతంగా అంగరంగ వైభవముగా మహా రామనామ మంత్రాన్ని జపిస్తూ నగరసంకీర్తన నిర్వహించి భగవాన్ నామం ప్రచారం గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకాటి బాబురావు, సామల భాస్కర్, కటకం సంతోష్ , బింగి శివరాజ్, బిజ్జాల ఈశ్వర్ ,బొద్దుల వెంకటేశం, ఉప్పల సిద్ధిలింగం, బింగి పాండురంగం, బల్ల గణేష్ , పాశికంటి ఉపేందర్, బింగి రమేష్, కటకం గణేష్ ,శ్రీమతి మాదూరి సునంద, బూరె ల శ్రీవేణి, బిజ్జాల రమ్య ఉప్పల సంధ్యారాణి, చెట్లపల్లి మంజు ల, వెంగల్దాస్ శ్రీలత , చింతకింది పారిజాత,బింగి గణేష్ , భోగ చంద్రశేఖర్, చల్లూరి చిన్న పోశయ్య, భోగ శ్రీనివాస్ , కుడికాలు బాల నర్సయ్య, గొట్టిపాముల శ్రీనివాస్ ,సామల రమేష్, బల్ల నాగభూషణం,బొడ్డు పాండరి,అవధూత శ్రీను, మహేశ్వరం చంద్రమౌళి, బిజ్జాల నరసింహులు, చెట్లపల్లి శ్రీధర్, కటకం శ్రీనివాస్, రేగొండ వెంకటేశం, దుదుక బాలా జీ, బల్ల వివేక్, బెజగం ఆత్మలింగం, చేన్న బాల సిద్ధులు, ఉప్పల రమేష్, బూరెల శ్రీనివాస్, మద్ది లక్ష్మీనారాయణ,సామల గౌతమ్ కృష్ణ, లోక శ్రీనివాస్, చిప్ప సుదర్శన్, లోక వెంకటే శం, ఆడెపు శివ, కొండ సురేష్,గుజ్జ రామచంద్రం, భీమనపల్లి రమేష్, వెంగల్ దాస్ నాగేషులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిరాజ్ కాలేజీలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలి

### పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పి.డి.ఎస్.యూ నాయకులు వంశీ, విష్ణు, సిద్ధార్థ, సాయి, అభిరామ్, వంశీ కార్తీక్, తరుణ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిరాజా కాలేజీలో సెల్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాజేశ్వర్ మాట్లాడుతూ గిరిరాజ్ డిగ్రీ, పీజీ కళాశాలలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకుంటారని, ప్రభుత్వం పూర్తిస్థాయిలో ట్యూషన్ ఫీజు చెల్లించకపోవడం వలన విద్యార్థుల పైన అదనపు ఆర్థిక భారం పడుతుందని, పీజీ విద్యార్థులకు సంవత్సరానికి 36 వేలకు 20 వేలు మాత్రమే ట్యూషన్ ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని, మిగతా ఫీజు విద్యార్థుల పైన పడుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా డిగ్రీ విద్యార్థులకు కూడా పూర్తిస్థాయిలో కోర్స్ ఫీజు ప్రభుత్వం చెల్లించడం లేదని, ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ, పీజీ అటానమాస్ కాలేజీకి బయట ప్రవేట్ కాలేజీకి ఎటువంటి తేడా లేదని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను వెంటనే రెగ్యులర్ కొర్సులుగా మార్చి ట్యూషన్ ఫీజు మొత్తం ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో

## జగన్నాధపురంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జగన్నాధపురం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేసారు. లబ్ధిదారుల వివరాలు.. కొత్త పెల్లి వెంకటరావమ్మ కి రూ.14.000 వేలు, మొగపోతుల రాయప్ప కి రూ.17.000 వేలు, కాశీ మాల తిరపయ్య కి రూ.18.000 వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, గ్రామ శాఖ అధ్యక్షుడు అరువురి వెంకటేశ్వర్లు, తన్నీరు పుల్లారావు, తోటకూరి హరీష్. మండేపూడి కిషన్‌రావు, తాళ్లూరి రమేష్, సింగు కిషోర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెట్టెల కృష్ణ, కొత్తపెల్లి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఏఆర్పీ ఉన్నత పాఠశాలలో హిందీ బాషా దినోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



హిందీ బాషాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎడపల్లి మండలంలోని ఏఆర్పీక్యాంప్ గ్రామంలోని పాఠశాల ఆవరణలో హిందీ బాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హిందీ భాషా పండితులు శివానందంను విద్యార్థులు,ఉపాధ్యాయులు శాలువలతో, పూల బొకేలతో సత్కరించారు. ఈసందర్భంగా హిందీ పండిత్ శివానందం మాట్లాడుతూ... హిందీ భాష ప్రాముఖ్యతను వివరిస్తూ, త్రిభాషలు అయిన తెలుగు హింది, ఇంగ్లీష్ బాషల గురించి వివరించారు. విద్యార్థిని విద్యార్థులు భాషలపై పట్టు సాధించాలని సూచించారు. కేంద్రప్రభుత్వం హిందీ భాషను జాతీయ భాషగా గుర్తించి సముచిత స్థానం కల్పించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రమేష్, సురేందర్,సాయిలు సురేందర్ గౌడ్, స్రవంతి,సౌజన్య, భూషణ్, గంగారం రమేష్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## చౌరస్తా యువజన సమాఖ్యా ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం

### అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై జగన్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్థానిక చౌరస్తాలో చౌరస్తా యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై జగన్ విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కమిటీ సభ్యులు తెలిపారు,ఈ కార్యక్రమంలో చౌరస్తా యువజన సమాఖ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ సభ్యుల జ్ఞాపకార్థం ఆటదుస్తుల అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



యూత్ సభ్యుల జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు, వివిధ యూత్ సభ్యులు ఆట దుస్తులను, శనివారం అందజేశారు.కల్లడి గ్రామ యువసేన సభ్యుడు రవి, బాపూజీ యూత్ సభ్యుడు ఒడ్డెన్న లు, అకాల మరణం చెందడముతో,వారిరువిరి జ్ఞాపకార్థం,యువసేన యూత్ సభ్యులు 60, బాపూజీ యూత్ సభ్యులు 20, టార్గెట్ యూత్ సభ్యులు 20, అలాగే కల్లడి మాజీ సర్పంచ్ మనీష్ గౌడ్ 10 ఆట దుస్తులను, కల్లడి పాఠశాల విద్యార్థులకు శనివారం అందజేశారు. ఈ సందర్భముగా వివిధ యూత్ సభ్యులు మాట్లాడుతూ, విద్యార్థులు వివిధ ఆటలలో విజయం సాధించి, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమములో మనోహర్, రమేష్, మల్లేష్ , నాగేష్, రాజు, నవీన్, మల్లారెడ్డి, సాయినాథ్, బాల్రాజ్, మాజీ ఉపసర్పంచ్ పుంజు మనీష్ గౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ రాజు, గ్రామ అభివృద్ధిసంఘం సభ్యులు, ఉపాధ్యాయబృందం యున్నారు.

## టపాసులతో కేజ్రీవాల్‌కు స్వాగతం.. పోలీసులు కేసు నమోదు



**న్యూఢిల్లీ :** మద్యం విధానానికి సంబంధించిన కేసులో బెయిలుపై నిన్న రాత్రి విడుదలైన కేజ్రీవాల్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున సంబరాలతో , టపాసులతో స్వాగతం పలికారు. దీంతో పోలీస్‌లు కేసు నమోదు చేశారు. బాణసంచా కాల్పులపై ఢిల్లీలో నిషేధం ఉండడంతో కేసు నమోదైంది. తీహార్ జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఢిల్లీ సివిల్ లైన్స్‌లో సిఎం కేజ్రీవాల్ నివాసం వెలుపల ఆప్ కార్యకర్తలు టపాసులు పేల్చారు. దీంతోపాటు ఢిల్లీ లోని అనేక ప్రాంతాల్లోనూ కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. దీంతో భారతీయ న్యాయ సంహిత చట్టం కింద గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు పోలీస్‌లు శనివారం వెల్లడించారు. ఢిల్లీ నగరంలో కాలుష్య నియంత్రణ లక్ష్యంగా బాణసంచా తయారీ, విక్రయాలపై నిషేధం విధిస్తున్నట్టు గత సోమవారం ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిషేధం వచ్చే ఏడాది జనవరి 1 వరకు అమలులో ఉంటుంది. తీహార్ జైలు నుంచి విడుదల కాగానే కేజ్రీవాల్ మాట్లాడుతూ కుట్రపై సత్యం విజయం సాధించిందని చెప్పారు. దేశాన్ని బలహీన పరుస్తున్న విభజిస్తున్న శక్తులపై తన పోరాటం ఆగదని పేర్కొన్నారు.

## చిన్నపూర్ పాఠశాలలో హిందీ దివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల చిన్నపూర్ పాఠశాలలో శనివారం హిందీ దివాస్ ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భముగా పాఠశాల హిందీపండిత్ ప్రవీణ్ కుమార్ ను, ప్రధానోపాధ్యాయులు రాజేందర్ ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ,విద్యార్థులు హిందీ ని గౌరవించి కాపాడాలని అన్నారు.హిందీ కి సంబందించిన దోహాలు చదివి విద్యార్థులకు వినిపించారు. అలాగే హిందీపండిత్ ప్రవీన్ కుమార్ కు బహిమతి ప్రధానం అందించారు. కార్యక్రమములో వీరితోపాటు పాఠశాల సిబ్బంది యున్నారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమం

- వివిధ రకాల వంటకాలు తయారుచేసిన కాలనీ వాసులు.
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న యుగేందర్ రెడ్డి, పెండ్లి రఘువీరారెడ్డి, గునిగంటి కమలాకర్
- శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు.

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్నగూడూరు మండల కేంద్రంలోని బొడ్రాయి వీధిలోని శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. శనివారం వినాయకుని దగ్గర ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వివిధ వంట రకాలను తయారుచేసి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీవాసులంతా కలిసి ఐక్యమత్యంతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి భక్తులకు గ్రామస్తులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యుగంధర్ రెడ్డి, మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానమే మహాదానం అన్ని ధానాల్లో కల్ల అన్నదానం మిన్న అని అన్నారు. దైనాందిక జీవితంలో భక్తి పరంపర కొనసాగాలని కోరారు.దీంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి అని అన్నారు. నవరాత్రులో భాగంగా ప్రతియేటా నిర్వహించే అన్నదానం చేయ్యడం అభినందించతగ్గ విషయమని కాలనీ వాసులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఝాన్సీ, సీనియర్ నాయకులు దశరథం, సీనియర్ జర్నలిస్ట్ గాడి పెల్లి శ్రీశైలం, దొంగరి నరసయ్య, వీరభద్రం, చిన్నగూడూరు మండల నాయకులు బిక్కు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, ఉత్సవ కమిటీ సభ్యులు బోయిని యాకన్న ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి దాసరి రాజు ముదిరాజ్, మేఘ్య, ఉపాధ్యక్షులు వెంకటియ్య, గోరీషా, వెంకట్ రాములు, పసనాది వెంకన్న, మాచర్ల వీరన్న, రాంబాబు, యాకన్న, రమేష్, షేక్ రహీం పాషా, కళాకారుడు సైదులు, కళ్యాణ్, దుర్గ, ఉదయ్, భక్తులు పాల్గొన్నారు.





## కోటగిరిలో లక్ష్మి గణపతి హెూమం...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలోని బ్రాహ్మణ గల్లి లో సార్వజనిక్ గణేష్ మండపం వద్ద శనివారం లక్ష్మీ గణపతి హెూమం నిర్వహించారు. వేద పండితులు రాజు మహారాజ్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి గణపతి హెూమం కొనసాగింది. విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గణపతి హెూమం కార్యక్రమం చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హెూమంలో తెల్ల రవికుమార్ అక్షర దంపతులతో పాటు పలు జంటలు కూర్చున్నారు హెూమము అన్నదాన కార్యక్రమానికి దాతగా నిలిచిన తేల రవికుమార్ అక్షర దంపతులను కమిటీ సభ్యులు వేద పండితుల రాజు మహారాజు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాయల్ అరుణ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయి గౌడ్ ,గగన్, నాగరాజు, ఫణి ,వినోద్ పటేల్, సుభాష్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

## హాస్టల్, రెసిడెన్షియల్ స్కూళ్లను తనిఖీ చేసిన కలెక్టర్

### నిర్వహణ తీరుపై సంతృప్తి వెలిబుచ్చిన జిల్లా పాలనాధికారి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





నిజామాబాద్ నగరంలోని వినాయకనగర్ లో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని, మోపాల్ మండలం కంజరలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, ఆఫీస్, స్టాఫ్ రూమ్ లు తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. బోధనా సిబ్బంది హాజరును, సీ.సీ కెమెరాల పనితీరును పరిశీలించారు. విద్యార్థులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, రోజువారీ దినచర్య గురించి ఆరా తీశారు. జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో నూతనంగా నిర్మించిన భవన సముదాయం, డార్మెటరీని సందర్శించారు. హాస్టల్, రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్వహణ సజావుగా ఉండడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకనూ ఏమైనా మౌలిక సదుపాయాలు అవసరం ఉన్నాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సరిపడా సిబ్బంది, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, నీటి వసతి వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే వినాయకనగర్ సంక్షేమ వసతి గృహానికి చెందిన విద్యార్థినులు అనునిత్యం బోర్గం (పి) పాఠశాలకు వెళ్లి వచ్చేందుకు రవాణా వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని, బడి వేళల్లో ఉదయం, సాయంత్రం పూట బస్సు సదు పాయం కల్పించాలని హాస్టల్ నిర్వాహకులు కోరగా, కలెక్టర్ సానుకూలం గా స్పందించారు. కలెక్టర్ వెంట జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారిణి నిర్మల, సహాయ సంక్షేమ అధికారి భూమయ్య, మోపాల్ ఎంపీడీఓ రాములు తదితరులున్నారు.

## నీలకంటేశ్వరాలయ మహా అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





గణపతి నవరాత్రుల సందర్భంగా నీల కంటేశ్వర్ ఆలయంలో ఏర్పాటు చేసిన పూజ, అన్నదాన కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సనాతన ధర్మ రక్షణకై యావత్ హిందూ సమాజం యువతీ యువకులు చిన్నారులంతా కలిసి భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రులు నిర్వహించడం హిందువుగా గర్వించు దగ్గ విషయం అన్నారు. హిందువుల ఐక్యత 9 రోజులే కాకుండా భవిష్యత్తులోనూ హిందూ సమాజానికి హిందూ ధర్మానికి ఎటువంటి ఆపద వచ్చినా హిందువులంతా ఐక్యతతో జయించాలన్నారు. హిందువులపై జరుగుతున్న దాడులు దృష్టిలో పెట్టుకొని హిందువులంతా ఏకం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నాయకులు ఆనంద్, పవన్ ముందడ, కార్తీక్, హరీష్, శేఖర్, భక్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టు మిషన్ లను పంపిణీ చేశారు. శనివారం పట్టణంలోని రాకాసిపేట్‌లో గల లయన్స్ క్లబ్ ప్రాంగణంలో పట్టణంలోని పేద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న లయన్స్ ఇంటర్నేషనల్ 320 జిల్లా మాజీ గవర్నర్ వేమూరి లక్ష్మి చేతుల మీదుగా ఎంపికైన 26 మంది పేద మహిళలకు కుట్టు మిషన్ లను అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు పోలవరపు బసవేశ్వర రావు, లయన్స్ ప్రతినిధులు కొడాలి కిషోర్, కాట్రగడ్డ భారతి, నాగేశ్వరరావు, శ్యాంసుందర్ పహాడే, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకులను దర్శించుకున్న మున్సిపల్ చైర్మెన్..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని రాకాసి పేట్ లో గల పలు వినాయక మండపాలలో ప్రతిష్టించిన వినాయకులను మున్సిపల్ చైర్మెన్ దంపతులు తూము పద్మావతి శరత్ రెడ్డి దర్శించుకున్నారు. శనివారం మున్సిపల్ చైర్మెన్ దంపతులు పద్మా శరత్ రెడ్డి వినాయకులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులు మున్సిపల్ చైర్మెన్ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి చిత్రాల చిన్న, వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో హిందీ దివస్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



హిందీ భాష దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక నిషిత డిగ్రీ కళాశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ నిషిత డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా హిందీ దినోత్సవాన్ని నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ప్రముఖ హిందీ పి హెచ్ డి గ్రహీత డాక్టర్ పవన్ పాండే ప్రొఫెసర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల బైంసా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశాలలో మనుషుల్ని మమేకం చేస్తున్న భాష హిందీ అని, దీని ప్రాముఖ్యత రోజురోజుకు పెరుగుతుందని చెప్పడంలో గర్వంగా ఉంది అని అన్నారు. తదనంతరం విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఉపన్యాస వ్యాసరచన పోటీల విజేతలు పలక్ గిల్డ, మారుతి, రిషితా గెలుపొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ స్వప్న, కళాశాల డైరెక్టర్ షేక్, ఇంచార్జ్ మనోజ్ గిల్డా, సిబ్బంది, విద్యార్థులు, రోటరీ సభ్యులు, కార్యదర్శి గంగారెడ్డి, బాబురావు, రాజ్కుమార్ సుబేదార్, సీతారామ వ్యస్, జ్ఞాన ప్రకాష్, రామకృష్ణ, సతీష్, సాగర్ మలాని, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గజం సత్యం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో గాంధీ పార్క్ వద్ద గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఈరోజు అన్నప్రసాద కార్యక్రమంలో ఆ గణనాథుని దర్శించుకున్న పుట్టపాక కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గజం సత్యనారాయణ, కాంగ్రెస్ గ్రామ నాయకులు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాపూనగర్ అంగన్వాడీలో పోషన్ మాసోత్సవం




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పోషణమాసంలో భాగంగా శనివారం బాపూనగర్ అంగన్వాడి కేంద్రంలో గ్రామ ఆరోగ్య పోషకాహార దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు కార్యక్రమంలో పాల్గొన్న ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయరాణి చిన్నారుల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా గ్రామంలోని సున్నా నుంచి ఐదు సంవత్సరాల పిల్లల్లో అతి తక్కువగా బరువు ఉన్న పిల్లలను గుర్తించి వారికి ఆకలి పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఇలాంటి చిన్నారులను పీహెచ్సీకి రిఫర్ చేస్తూ అంగన్వాడీ కేంద్రంలో పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పోషకాహారం యొక్క లాభాలను గ్రామస్తులకు వివరిస్తూ వారితో ప్రతిజ్ఞ చేయించడం చేయించారు. ఈకార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం అబ్బయ్య,ఏఎన్ఎం దేవకరుణ, అంగన్వాడీ టీచర్ లలిత,ఆశావర్కర్ రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులుగా బాధ్యతలు స్వీకరించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి






టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులుగా శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించిన బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్, నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ రాష్ట్ర ఉద్యాన శాఖ భవనంలోని తన కార్యాలయంలో జరిగిన ఈ పదవీ బాధ్యతల స్వీకార కార్యక్రమానికి హాజరై పోచారం శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మలనాగేశ్వరరావు ,రాష్ట్ర ఎక్సైజ్ , టూరిజం శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు , షబ్బీర్ అలీ, జితేందర్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ ,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి , మనోహర్ రెడ్డి , కాలె యాదయ్య ,ప్రకాష్ గౌడ్ ,దానం నాగేందర్ ,హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయ లక్ష్మి, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్లు కాసుల బాలరాజు ,ఈరవత్రి అనిల్ కుమార్ ,రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ ఎం .రవీందర్ రావు ,హైదారాబాద్ ఎన్డీసీసీబీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి , ఆదిలాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ బోజా రెడ్డి ,రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు , రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ బి.గోపి , ఉద్యానవన శాఖ కమిషనర్ యాస్మిన్ భాషా , ప్రజాప్రతినిధులు,రాష్ట్ర స్థాయి నాయకులుఈ పదవీ బాధ్యతల స్వీకారానికి బాన్సువాడ నియోజకవర్గంతో పాటుగా నిజామాబాద్,కామారెడ్డి జిల్లాల నుండి భారీ ఎత్తున హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు,అభిమానులు,కార్యకర్తలు,మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై పోచారం శ్రీనివాస్ రెడ్డి కి శాలువాలు,పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ డీసీసీబీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులున్నారు.

## ఎమ్మెల్యే మందుల సామెల్ పై అసత్య ప్రచారం చేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియాను బహిష్కరిస్తాం

### తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంచార్జ్ కందుకూరిలక్ష్మయ్య హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



తుంగతుర్తి నియోజకవర్గంలో నిత్యం తిరుగుతూ నియోజకవర్గం ప్రజల మన్ననలు పొందుతున్న శాసనసభ్యులు మందుల సామేల్‌పై కక్షపూరితంగా కొన్ని ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు అసత్య ప్రచారాలు చేస్తూ, ఎమ్మెల్యే ను, కాంగ్రెస్ పార్టీని, నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రసారాలు చేస్తున్న ఛానల్ లను భాహిష్కరిస్తాం అని తుంగతుర్తి నియోజక వర్గం మీడియా ఇంచార్జి కందుకూరి లక్ష్మయ్య హెచ్చరించారు. నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ సమస్యలను పరిష్కరిస్తూ పార్టీలకు అతీతంగా ఆపద వచ్చిందంటే ఆదుకుంటూ నిత్యం ప్రజలకు సేవ చేస్తున్న తుంగతుర్తి ప్రజా సేవకుడు, అభివృద్ధి ప్రదాత, ఉద్యమ నాయకుడు మందుల సామెల్ పై బిఆర్ఎస్ పార్టీకి తుత్తుగా మారిన కొన్ని మీడియా ఛానల్లు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో 300 పైగా ఎల్ఓసిలు ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే సామేలుదని, దాదాపు 500 పైన సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు చెక్కులిపించి ఎటువంటి మెడికల్ అవసరాలు ఉన్న ఎమ్మెల్యే తన సొంత డబ్బులు ఇచ్చి ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే వ్యక్తి ఎమ్మెల్యే సామేలు మనస్తత్వము అని అన్నారు. తిరుమలగిరి మండలంలో 30 ఆరు సంవత్సరాలుగా పరిష్కారం కానీ జూనియర్ కళాశాలను గెలిచిన కొన్ని నెలల్లోనే తీసుకువచ్చి కాలేజీని ప్రారంభించిన ఘనత సామెల్ కు దక్కుతుందని అన్నారు. అభివృద్ధికి నోచుకోని తండాలకు బీటీ రోడ్లు,సిసి రోడ్లు వేశారని, నియోజకవర్గన్ని రాబోయే రోజుల్లో ఎలా అభివృద్ధి చేయాలో ఆదిశగా ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్న ఎమ్మెల్యే మందుల సామెల్ పై కక్షపూరితంగా, తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేస్తే ఊరుకునే సమస్య లేదని హెచ్చరించారు. ఇకనైనా అసత్య ప్రచారాలు ఆపాలని లేనిపక్షంలో తప్పుడు ప్రచారం చేస్తున్న ఛానల్ ను కోర్టుకి ఈడ్చి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, అంతేకాకుండా మీ ఛానల్ లను నియోజకవర్గంలో శాశ్వతంగా బహిష్కరిస్తామని హెచ్చరించారు.

TIMES OF VARTHA (15-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/15/2024 6:32 AM Page 4



## రెడ్డిల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి




టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈ నెల 15న ఆదివారం కామారెడ్డి పట్టణంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో నిర్వహించనున్న రెడ్డిల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ట్రస్ట్ చైర్మన్ నాగర్తి చంద్రారెడ్డి కోరారు. కామారెడ్డి జిల్లాలో ఉన్న రెడ్డి కుటుంబ సభ్యులందరూ ప్రతి కుటుంబం నుంచి ఇంటికి ఒకరు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రేపటి పిల్లల భవిష్యత్తు కోసం మనం నిర్మించుకోబోయే రాజబాబు వెంకట్రాంరెడ్డి విద్యా పరిషత్ రెడ్డి హాస్టల్ స్కూలు, స్కిల్ డెవలప్మెంట్, భవన నిర్మాణాలకు మనమందరం కలిసికట్టుగా ఉండి ఇందులో భాగస్వామ్యం నవ్వుతూ ముందుకు నడిపించాలన్నారు. రేపటి పిల్లల విద్యుత్ భవిష్యత్తు కోసం ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించే విధంగా ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి, ఫస్ట్ వైస్ చైర్మన్లు గంగారెడ్డి రాజారెడ్డి రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

## బాలుర ఎస్సి హాస్టల్‌ను సందర్శించిన తహసిల్దార్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలోని బాలుర ఎస్సి హాస్టల్ ను తహసీల్దార్ ధన్వాల్ శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా హాస్టల్ లో గల మౌలిక వసతుల పట్ల ఆరా తీశారు.విద్యార్థులకు సౌకర్యాల లేమి అనేది లేకుండా చూడాలన్నారు.అనంతరం రికార్డును పరిశీలించి హాస్టల్లో విద్యార్థుల సంఖ్యను వార్డెన్ నర్సింహులును అడిగి తెలుసుకున్నారు.

# తలసేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు డిఎన్ఏ పరీక్షలు




టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో శనివారం 35 మంది తలసేమియా, సికిల్ సేల్ వ్యాధిగ్రస్తులకు జన్యుపరమైన వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు (డిఎన్ఏ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు, వారి కుటుంబ సభ్యులు హెచ్బిఏ2 రక్త పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని, వ్యాధిగ్రస్తులకు జన్యుపరమైన డిఎన్ఏ పరీక్షలు సైతం చేయించాలన్నారు. దీంతో ఆరోగ్యశ్రీ పథకంతో పాటు రాబోయే కాలంలో సదరం సర్టిఫికెట్ సైతం పొందవచ్చునని సూచించారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యుడు, తలసేమియా ట్రాన్సఫ్యుషన్ కేంద్రం ఇంచార్జ్ కాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క వ్యాధిగ్రస్తులు, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని, తలసేమియా వ్యాధిగ్రస్తులు హిమోగ్లోబిన్ 9 గ్రాములు, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు హిమోగ్లోబిన్ 7 గ్రాములు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి సూచించారు. ప్రతి ఒక్క వ్యాధిగ్రస్తులు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోన్ మ్యారో ట్రాన్ ప్లాంటేషన్ (హెచ్ఎల్ఏ) మ్యాచింగ్ టెస్ట్ చేయించుకోవాలని తెలిపారు. హెచ్ఎల్ఏ మ్యాచింగ్ అయిన వారు బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ తో వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ ఎంసీ సభ్యుడు వి మధుసూదన్ రెడ్డి, జిల్లా కోశాధికారికే సత్యపాల్ రెడ్డి, రక్త నిధి కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# పోచారం శ్రీనివాస్ రెడ్డికి పూల వర్షంతో శుభాకాంక్షలు

**పోచారం అభిమానులు, కాంగ్రెస్ నాయకుల పండుగ వాతావరణంలో**

**పోచారం పదవి బాధ్యతలు**

**శుభాకాంక్షలు తెలపడానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానులు**

**పోచారం శ్రీనివాస్ రెడ్డి కళ్ళల్లో ఆనందోత్సవాలు**

టైమ్స్ ఆఫ్ వార్తు-బాన్సువాడ

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారునిగా హైదరాబాద్ నాంపల్లి కమిషన్ కార్యాలయంలో శనివారం పదవి బాధ్యతలు చేపట్టిన బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డిని బాన్సువాడ నియోజకవర్గం నాయకులు శ్రీనివాస్ రెడ్డి పై పూల వర్షం కురిపించారు. తమ నేత రైతులకు అండగా ఉండటానికి సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ సలహాదారునిగా క్యాబినెట్ హెూదా కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కృతజ్ఞతలు తెలిపారు. శనివారం పోచారం శ్రీనివాస్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టడంతో బాన్సువాడ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తు కాంగ్రెస్ నాయకులు, పోచారం అభిమానులు, హైదరాబాద్కు తరలి వెళ్లారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి నీ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దగ్గరుండి పోచారం చేత వ్యవసాయ శాఖ ప్రధాన సలహాదారునిగా పదవి బాధ్యతలు చేయించారు. పోచారం దంపతులు కలిసి ఈ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డికి తన ఛాంబర్ లో రుద్రూర్ కాంగ్రెస్ నాయకులు పూల వర్షం కురిపించారు. తమ నేత రైతులకు అండగా ఉండటానికి వ్యవసాయ శాఖ సలహాదారులుగా బాధ్యతలు చేపట్టడం తమ నియోజకవర్గానికి ఎంతో అదృష్టమని వారు కొనియాడారు. పండుగ వాతావరణంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి తన పదవి బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ నాయకులు, అభిమానుల మధ్య పోచారం శ్రీనివాస్ రెడ్డి తన పదవి బాధ్యతలు తన సతీమణి పుష్ప తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులను పెద్ద ఎత్తున సన్మానించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన పోచారం కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు, పోచారం



తనయుడు మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, బీర్కూర్ యువజన నాయకుడు శశికాంత్, అవారి గంగారాం, సా నే పు గంగారం, రుద్రూర్ సహకార సంఘం మాజీ చైర్మన్ సంజీవారెడ్డి, నాయకులు తోట సంగయ్య, పత్తి లక్ష్మణ్ ,పత్తి రాము, అక్కపల్లి నాగేందర్, నేరుగంటి బాలరాజు, సుభాని ,ఖాదర్ ,ఇమ్రాన్, లతీఫ్ బాన్సువాడ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సింగరేణి ఖ్యాతిని ప్రతి ధ్వనింపజేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి క్రీడాకారులు ఏరియా, కంపెనీ, కోలిండియా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని, కోలిండియా స్థాయిలో సింగరేణి ఖ్యాతిని ప్రతిధ్వనింపజేయాలని ఏరియా ఎంవిటిసి మేనేజర్ శంకర్ పిలుపునిచ్చారు. వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యుపిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో 60 వ వార్షిక క్రీడల్లో భాగంగా నిర్వహించిన నియర్ బై ఏరియా వాలీబాల్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో మందమర్రి ఏరియా విజయం సాధించింది. ఈ సందర్భంగా ఎంవిటిసి మేనేజర్ శంకర్ మాట్లాడుతూ, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొని, ఏరియాకు, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలు నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి, సింగరేణి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని తెలిపారు. సీనియర్ క్రీడాకారులు సింగరేణిలో పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీర దృఢత్వానికి తోడ్పడతాయని, ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సింగరేణి అభివృద్ధికి దోహదం చేసిన వారవుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, క్రీడల గౌరవ కార్యదర్శి ఎం కార్తీక్, రీజియన్ స్పోర్ట్స్ సూపర్వైజర్ సిహెచ్ అశోక్, ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎస్ శివకృష్ణ, వాలీబాల్ కెప్టెన్ రాములు జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పోచారం శ్రీనివాస్ రెడ్డిని అభినందించిన బోర్లం గ్రామం కాంగ్రెస్ ముఖ్య నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

హైదరాబాద్ హార్టిర్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుగా శనివారం పదవి బాధ్యతలు చేపట్టిన చేసిన మాజీ స్పీకర్, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజక వర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిహార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన బోర్లం గ్రామకాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఏఎంసీ మాజీ చైర్మన్ నెర్రె నరసింహులు, మాజీ సర్పంచ్ కమటాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాజేశ్వర్ గౌడ్ ,మన్నే చిన్న సాయిలు, తదితరులు ,పాల్గొన్నారు.

## పోచారం శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపిన ఏడవ వార్డ్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

హైదరాబాద్ హార్టికల్చర్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుగా శనివారం పదవి బాధ్యతలు చేపట్టిన చేసిన మాజీ స్పీకర్ మాజీ మంత్రి బాన్సువాడ నియోజక వర్గం ఎమ్మెల్యే గౌ శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిహార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన బాన్సువాడ పట్టణంలోని ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు. ఏడవ వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పరి గారి సరిత నర్సు గౌండ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంలో హైదరాబాద్కు బయలుదేరి వెళ్లి ప్రమాణ స్వీకారం మహెూత్సవంలో పాల్గొని అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లవేళలా పోచారం శ్రీనివాస్ రెడ్డి వెంటనే ఉండి ఆయన అడుగుజాడల్లో పయనిస్తూ బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడవ వాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆటో కమ్మరి ఆగమయ్య ,వడ్ల శివ, నాటకారి రాజేష్ ,మంద శంకర్, వారాల రమేష్, శ్రీనివాస్ నాయక్, బోర్ మెకానిక్ శ్రీనివాస్, తోపాటు తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మోస్రా మండల కేంద్రంలో బారాస పార్టీ సన్నాహక సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం మోస్రా మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడంజరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా బారాస నియోజకవర్గ నాయకులు, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ విచ్చేసి మార్గదర్శకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ ఎస్ జెండా కార్యకర్తలకు అండగా ఉంటుందని తెలిపారు. బారాస నాయకులకు, కార్యకర్తలకు, ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అందరూ ధైర్యంగా ఉండి బారాస పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మోస్రా గ్రామంలోనీ గత కొన్ని రోజుల క్రితం తీరిక లేకుండా వర్షాలు పడ్డ కారణంగా టిఆర్ఎస్ కార్యకర్త ఇల్లు గుల్పో వడం తో ఆయనకు, మండల పరిధిలోని గోవూర్ గ్రామంలో విద్యుత్ షాక్ తో గాయపడి రెండు కాళ్లు విరిగిన బాధితులకు తన వంతు ఆర్థిక సాయం అందజేశారు. టిఆర్ఎస్ పార్టీ ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేస్తూ ధైర్యాన్ని నింపారు .ఈ కార్యక్రమంలోరాము, యం డి అఫ్రోజ్, గంగారం ,ఇషాక్, శంకర్, ప్రశాంత్ రెడ్డి, నాగరాజ్ గౌడ్, విజయ్ కుమార్, మక్బూల్ , గొల్ల ప్రశాంత్, సాయగౌడ్, గౌతమ్, అఫ్సర్, గంధపు విజయ్ తోపాటు తదితర బారాస నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల

**ఇంచార్జ్ దీపా దాస్ మున్షిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీపదాస్ మున్షీని శనివారం మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ,ఈ సందర్భంగా శ్రీమతి దీపాదాస్ మున్షీ గారు పోచారంకి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యవహారాలను చూడడానికి నూతనంగా నియమించబడిన భారత కాంగ్రెస్ కమిటి కార్యదర్శులు పి. సి.విష్ణునాథ్ ( కేరళ ఎంఎల్ఏ), పి విశ్వనాథన్ ( తమిళనాడు కాంచీపురం ఎంపీ) ల ను సైతం శాలువాతో సత్కరించిన పోచారం ,పోచారం కి శుభాకాంక్షలు తెలియజేసిన కార్యదర్శులు. ఆయన వెంట నిజామాబాద్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

## పోచారం ప్రమాణ స్వీకారానికి బయలుదేరి వెళ్లిన భైరాపూర్ గ్రామస్తులు



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

హైదరాబాద్ మహానగరంలోని నాంపల్లి హార్టికల్చర్ కార్యాలయంలో బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ సలహాదారులుగా శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా భైరపూర్ గ్రామానికి చెందిన కార్యకర్తలు భారీ ఎత్తున బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బైరాపూర్ గ్రామ అధ్యక్షుడు మొగుల్ గొండ, జాదవ్ రమేష్ పటేల్ ,రాంబాబు, విజయ్ పటేల్, పండరి పటేల్, సంజు యాదవ్ లక్ష్మయ్య మహారాజ్, రామ్ దాస్ ,రాజు, విట్టల్ పటేల్ ,తదితరులు, పాల్గొన్నారు.

## గాయపడ్డ వెంకటేష్‌కు ఆర్థిక సహాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి, కాలు విరిగి, పనిచేయలేని స్థితిలో ఉన్న మందమర్రి ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శాశ్వత సభ్యుడు ఇప్ప వెంకటేష్ కు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. మందమర్రి పట్టణ ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం పట్టణంలోని వెంకటేష్ స్వగృహంలో ఆయనను పరామర్శించి, వెంకటేష్ కు 5 వేల రూపాయల చెక్ ను అందించి, ఆర్థిక సహాయం చేశారు. అనంతరం అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి మాట్లాడుతూ, ఇప్ప వెంకటేష్ ఇటీవల ప్రమాదంలో కాలు విరగడంతో ఆరు నెలల పని చేసుకోలేని పరిస్థితిలో ఉన్నాడని తెలిపారు. వెంకటేష్ కు అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, ఉపాధ్యక్షులు ఆర్ సుజిత్, కార్యదర్శులు పసుల రవి, ప్రచార కార్యదర్శులు కందుకూరి శ్రీకాంత్, రామసాని సురేందర్, కార్యనిర్వాహక కార్యదర్శి జూపాక సది, మాజీ ప్రధాన కార్యదర్శి మూల అశోక్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్‌గా సారా తస్నీమ్ జయకృష్ణారెడ్డి బదిలీ



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి

మండల కేంద్రాల్లోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల ప్రిన్సిపల్ గా రామగుండం లోని మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్ బదిలీపై వచ్చారు. ఇంతవరకు పాఠశాల ప్రిన్సిపల్ గా విధులు నిర్వహించిన జయకృష్ణారెడ్డి జిల్లాలోని దండేపల్లి మండలంలోని లింగాపూర్ లోని ప్రభుత్వ ఆదర్శ(మోడల్) పాఠశాలకు పిజిటి(గణితం) గా బదిలీ అయ్యారు. శనివారం పాఠశాలలో నూతన ప్రిన్సిపల్ గా సారా తస్నీమ్ బాధ్యతలు స్వీకరించగా, బదిలీపై వెళ్తున్న జయకృష్ణారెడ్డి ఆమెకు పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జయకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఇప్పటివరకు పాఠశాల అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతన ప్రిన్సిపల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందించాలని కోరారు.

## ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో హిందీ దివస్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షురాలు రూప మిట్టల్ అధ్యక్షతన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా "హిందీ భాష కే వికాస్ మే ఆప్కా యోగ్దాన్"అనే అంశంపై వ్యాసరచన, వకృత్వ, చేతిరాత, క్విజ్ పోటీలను నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులు హిందీ భాషకు సంబంధించిన కవితలు పాటలు నినాదాలు నృత్యాలు చేసి అందరిని అలరించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెవరెండ్ ఫాదర్ జోయిస్ థామస్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకుముందు క్లబ్ అధ్యక్షురాలు రూప మెటల్ హిందీ దివస్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కవిత అగర్వాల్, డిస్టిక్ ఈఎస్ఓ అనుపమ సుబేదార్, మాజీ అధ్యక్షురాలు మనిషా జోషి, జయశ్రీ, సాక్షి బన్సల్, సులక్షణ, రజనీ అగర్వాల్, డాక్టర్ అమృత అగర్వాల్, పాఠశాల హిందీ విభాగ సభ్యులు ఉష, నర్సా, ఆశ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లాభాల వాటా పంపిణీ

# ఆనవాయితీ మారేనా..!

- మార్పు కోసం వచ్చిన ప్రభుత్వం, యూనియన్ మారిన తప్పని ఎదురుచూపులు
- 5 నెలలుగా లాభాల వాటాపై దోబూచులాట
- యాజమాన్యం, గెలిచిన సంఘాల మౌనం వెనుక అర్థమేమిటి..?






టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి

సింగరేణి కార్మికుల కష్టానికి ప్రతిఫలం యాజమాన్యం ప్రతి సంవత్సరం వచ్చిన సంస్థకు వచ్చిన లాభాల నుండి వాటాను ఇస్తూ వస్తుంది. అందుకు అనుగుణంగానే కార్మికులు సైతం సింగరేణిని తమ సొంత కంపెనీగా భావిస్తూ, కష్టపడి పని చేస్తూ, సంస్థను లాభాల్లోకి తీసుకుని వస్తున్నారు. అందులో భాగంగా గత ఆర్థిక సంవత్సరం సైతం అనుకున్న ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగింది. అందులో నుండి లాభాలను ఇప్పుడు ప్రకటిస్తారా..? వాటా ఎప్పుడు ఇస్తారని..? ప్రతిసారి లాగే ఈ సంవత్సరం సైతం ఎదురు చూడడం కార్మికుల వంతు అవుతుంది.

### తీరూ మారిన లాభాల వాటా ఆనవాయితీ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1990లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో కార్మిక సంఘాల ఒత్తిడితో 10 శాతం నుండి మొదలైన లాభాల వాటా క్రమక్రమంగా పెంచుతూ, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత చివరగా గత సంవత్సరం 32 శాతం వరకు లాభాల వాటాను కార్మికులు తీసుకోవడం జరిగింది. లాభాల వాటాను సాధించుకున్న క్రమంలో మొదటగా జూన్, జూలైలో చెల్లించిన సందర్భాలు ఉన్నాయి. కానీ క్రమక్రమంగా దసరాకు ముందు పండుగ కానుక అంటూ ఆలస్యం చేస్తూ, దసరాకు చెల్లిస్తూ, దానిని ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. శాప్ వంటి కొత్త టెక్నాలజీ వాడుతున్న సింగరేణి యాజమాన్యం లాభాల ప్రకటన చేయడానికి మాత్రం దసరా వరకు పొడగిస్తూ రావడం, ఆ వెనువెంటనే వాటా ప్రకటించి, కార్మికుల ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. కొన్నిసార్లు అయితే గెలిచిన సంఘానికి సైతం తెలియకుండా, నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రే అసెంబ్లీలో ప్రకటించడం, మరోసారి అయితే రాష్ట్ర ముఖ్యమంత్రే ప్రకటించడం జరిగింది. మార్పు కోసం అంటూ వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా, పోరాటాల యూనియన్ గా గుర్తింపు ఉన్న ఏఐటీయూసీ సింగరేణిలో గుర్తింపు సంఘంగా గెలిచిన, కాంగ్రెస్ ప్రభుత్వ అనుబంధ సంఘం ఐఎన్టియుసి ప్రాతినిధ్య సంఘంగా గెలిచిన సైతం సింగరేణి కార్మికులకు గత ఆర్థిక సంవత్సరం సాధించిన లాభాల ప్రకటనపై మాత్రం ఆలస్యం అవుతుండడంతో కార్మికులు ఎవరు మారినా పాత ఆనవాయితీనే కొనసాగిస్తారని గుసగుసలాడుకుంటున్నారు.

### లాభాలపై కార్మికుల్లో కొనసాగుతున్న అసహనం

ఇప్పటికే అన్ని యూనియన్లు గత ఆర్థిక సంవత్సరం సాధించిన లాభాలను ప్రకటించాలని కోరుతూ సింగరేణి యాజమాన్యానికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ యాజమాన్యం కానీ అటు రాష్ట్ర ప్రభుత్వం కానీ సింగరేణి లాభాలపై, లాభాల వాటాపై స్పందించకపోవడం గమనార్హం. మరోవైపు సిఐటియు యూనియన్ అన్ని గనులపై కార్మికులతో సంతకాల సేకరణ చేసి, వినతి పత్రాలు సైతం ఇవ్వడం జరిగింది. ఏఐటియుసి, ఐఎన్టీయూసీ, హెచ్ఎంఎస్, బిఎంఎస్ లాంటి యూనియన్లు సైతం నేరుగా సింగరేణి సిఎండి బలరాం నాయక్ వినతి పత్రాలు అందజేశారు. అయినప్పటికీ సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాల వినతి పత్రాలకు సైతం స్పందించకుండా, మొండిగా వ్యవహరించడం కార్మికులకు మింగుడు పడడం లేదు. వాటా సంగతి దేవుడెరుగు, ముందుగా సింగరేణికి వచ్చిన లాభాలను సైతం స్వతంత్రంగా ప్రకటించలేని దుస్థితిలో సింగరేణి ఉన్నదా అని కార్మికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సింగరేణిలో రాజకీయ జోక్యం వలన పరిపాలనలో సైతం రాజకీయ జోక్యం అధికమై సింగరేణి లాభాలను ప్రకటించలేని స్థితిలోకి వెళ్తున్నదంటే సింగరేణి భవిష్యత్తు ఏమవుతుందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా యాజమాన్యం సింగరేణికి వచ్చిన లాభాల ప్రకటనను వెంటనే చేయాలని, వాటా ఎప్పటిలోపు ఇప్పిస్తారో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు మౌనం వీడి, కార్మికులకు తెలియజేయాలని ప్రతిపక్ష కార్మిక సంఘాలు పలు వేదికలపై డిమాండ్ చేస్తున్నాయి.

**లాభాలు ప్రకటన, వాటా చెల్లింపుపై మౌనం విడాలి**

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు**



గత ఆనవాయితీ ప్రకారం దసరాకు ముందే లాభాల వాటా సింగరేణి యాజమాన్యం చెల్లించినా, సింగరేణికి వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించి, వాటా చెల్లింపు తేదీని కార్మికులకు తెలియజేయాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 35 శాతం లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేసిన మేరకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టియుసి సంఘాలు కార్మికులకు 35 శాతం లాభాల వాటా ఇప్పించాలని సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా పిఎల్ఆర్ బోనస్ (దీపావళి బోనస్) పై కోలిండియాలో అక్టోబర్ 2 లోపు సమావేశం జరిగే అవకాశం కలదు.

## టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ పై ఆరోపణలు సరికావు

**కోర్టు కేసు అనంతరం లక్కీడ్రా తో ప్లాట్లు కేటాయింపు**

**సొసైటీ సభ్యులు బహిరంగంగా ఆరోపణలు చేయరాదు**

**జిల్లా టిఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గడియారం శ్రీహరి**

**సొసైటీ సమస్యల పరిష్కారానికై ఏకగ్రీవ తీర్మానం**



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

ఇటీవల కొందరు సభ్యులు టిఎన్జీవో హౌసింగ్ సొసైటీ పైన చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, వాటిని సొసైటీ తీవ్రంగా ఖండిస్తున్నామని, సొసైటీ సభ్యులందరూ కలిసి, కలిసికట్టుగా ఉండి, సమస్యలు పరిష్కరించుకోవాలని జిల్లా టిఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గడియారం శ్రీహరి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లా కలెక్టరేట్ కు వెళ్లే రహదారి మార్గంలో సుమారు 45 ప్లాట్లు రోడ్డు కింద పోయాయని, అందులో ఇప్పటివరకు 30 మందికి సర్దుబాటు చేశామన్నారు. మిగిలిన 15 మందికి సైతం సర్దుబాటు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 110 ప్లాట్ల లో ప్రొసీడింగ్స్ ఉన్నవారికి సభ్యులు అందరి సమక్షంలో లక్కీ డ్రా ద్వారా ప్లాట్లు కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందులో ఎటువంటి అవతవకలు జరగలేదని, సభ్యులు కట్టిన లక్ష రూపాయలతో ల్యాండ్ డెవలప్మెంట్, విద్యుత్ సదుపాయం కల్పించడం జరిగిందని వివరించారు. అదేవిధంగా గతంలో ప్లాట్ నెంబర్ 231 కుర్షిద్ కి కేటాయించారని, ఆ ప్లాట్ ప్రస్తుతం ఎగ్జిబిషన్ పెట్టిన స్థలంలో ఉందని, అది కోర్టు కేసులో ఉందన్నారు. హౌసింగ్ సొసైటీ కి చెందిన 5.20 ఎకరాల భూమి కోర్టు కేసులో ఉన్నందున కోర్టు కేసు పూర్తయిన వెంటనే గతంలో ప్లాటు కేటాయించని వారందరికీ స్థలం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. టిఎన్జీవో సొసైటీ సభ్యులు ఎవరు సైతం బహిరంగంగా ఆరోపణలు చేయరాదని సూచించారు. సభ్యులందరూ సమిష్టిగా ఉండి, సొసైటీ సమస్యలు పరిష్కారం చేసుకోవాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించామన్నారు. హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు మొండయ్య మాట్లాడుతూ, హౌసింగ్ సొసైటీ పై నిరాధారమైన ఆరోపణలు చేసే వారిపై సంఘం బహిష్కరణ చేయడానికి సైతం తీర్మానం చేయాలని, సభ్యులు ఇటువంటి నిరాధారమైన ఆరోపణలు చేయరాదన్నారు. హౌసింగ్ సొసైటీ సభ్యులు దేవ రాజేశ్వర్ మాట్లాడుతూ, ఐదు లక్షల రూపాయలు సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు వసూలు చేస్తున్నారని కొందరు ఆరోపణలు చేశారన్నారు. ఈ ఐదు లక్షల విషయంలో సొసైటీ అధ్యక్ష కార్యదర్శులకు సభ్యులకు ఎటువంటి సంబంధం లేదని, ఇల్లు నిర్మించుకునే వారే బిల్డర్ నియమ నిబంధనల ప్రకారం స్క్వేర్ ఫీట్ కు 2000 ఉన్నదని, ఒక్కొక్క బిల్డింగ్ సుమారు 1500 స్క్వేర్ ఫీట్ వరకు ఉందని, ప్లాట్ ఓనర్, బిల్డర్ ఒప్పందాల ప్రకారం మొదటి దశ ఐదు లక్షలు, అదే విధంగా స్లాబ్ వేసే సమయంలో పది లక్షలు ఇలా వివిధ దశలో చెల్లింపులు ఇచ్చారన్నారు. ఇందులో హౌసింగ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులకు, సభ్యులకు ఎటువంటి సంబంధంలేదన్నారు. ఆరోపణలు చేసేవారు సైతం ఇంటి నిర్మాణంలో ముందుకు వచ్చి, నిర్మించుకోవాలని కానీ ఇల్లు కట్టుకునే వారి ఇళ్లను ఆపకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, కోశాధికారి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు మొండయ్య, సయ్యద్ ఇంతియాజ్ అహ్మద్, సభ్యులు ఎస్కే మహమ్మద్, మురళీధర్, లక్ష్మణ్, ప్రకాష్ రావు, కిరణ్ కుమార్, ఎస్ రమేష్, డి రాజేశ్వర్, డి రాజమౌళి, డి సంపత్ కుమార్, ఆర్ ఆండాలు, జాన్ డేవిడ్, ఎం హేమలత, ఎం స్వరూప, కే నందయ్య, పి తిరుపతిరెడ్డి జయ లక్ష్మణరావు, ఎం చంద్రశేఖర్ రెడ్డి, రామానందం, రాజారెడ్డి, లక్ష్మీనారాయణ, శంకరయ్య, ఎండి ఖాజా లు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన సౌత్ జోన్ ఉమెన్ సైక్లింగ్ పోటీలు

**ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్**

**మొదటిరోజు ముగిసిన టైం ట్రైల్ పోటీలు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ జోన్ ఉమెన్ సైక్లింగ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కంటేశ్వర్ బైపాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఈ పోటీల ప్రారంభోత్సవానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాభివృద్ధికి ఖేలో ఇండియా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. దక్షిణ భారతదేశంలోని ఆరు రాష్ట్రాల మహిళ సైక్లిస్టులు ఈ పోటీల్లో పాల్గొనడం గర్వకారణం అన్నారు. ఇందులో పాల్గొంటున్న వారు క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆయన కోరారు. వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 300 మంది ఇందులో పాల్గొనడం అభినందనీయమన్నారు. మొదటి రోజు పోటీలలో భాగంగా వివిధ వయోపరిమితులలో కేటాయించబడిన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి మూడు స్థానాల విజేతలను ప్రకటించారు. నిజామాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్ కాంత్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాద్ సూర్యనారాయణ గుప్తా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ డైరెక్టర్ నిషా విద్యార్థి అతిదులుగా హాజరు కాగా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి, సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీ. వీ. కృపాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ సుబేదార్, పి. నర్సింగ్ రావు, సూర్యప్రకాష్, డాక్టర్ మాక్స్వెల్ ట్రేవర్, వెంకట నరసయ్య ఎం. కె. పాషా తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి గ్రామంలో అన్నదానం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో శ్రీయోగేశ్వర్ గణేష్ మండలి కమిటీ సభ్యులు గణేష్ నవరాత్రి ఉత్సవాలో భాగంగా గణనాధుడికి భక్తులు ప్రత్యేక పూజలు హారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం శ్రీయోగేశ్వర్ గణేష్ మండలి ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు అన్న ప్రసాదం స్వీకరించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రతిరోజు భక్తులకు నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు గణేష్ మండపం వద్ద అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో బిజెపి బోధన్ అసెంబ్లీ కన్వీనర్,తాజామాజీ సర్పంచ్ కూరెళ్ల శ్రీధర్,మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు,కమిటీ నిర్వాహకులు కళ్యాణ్,రాకేష్ గౌడ్,మహేష్, విశాల్, సందీప్, సంతోష్, ఈశ్వర్,రవి,బబ్లు,సిద్ధు, శ్యామ్,సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య లయన్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్,టేరాడేటా స్వచ్ఛంద సంస్థ, జనహిత సేవా ట్రస్ట్, సుశ్రుత ఫౌండేషన్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముల్కనూరు గార్ల మండలం సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఇల్లందు నియోజకవర్గ గార్ల మండలం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం ఎదురుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు ఏర్పాటు చేశారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో 650 మందికి పైగా రోగులు తమ తమ సమస్యలను డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో పాల్గొన్న జనరల్ ఫిజీషియన్ ,ఎంఎస్ సర్జికల్ ,పీడియాట్రీక్, డెంటల్,కంటి,చర్మ, ఆర్థోపెడిక్,ఆయూష్,మహిళ,పిల్లల మరియు సుఖ వ్యాదులు సమస్యలను చూపించుకోన్నా వారికి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో శ్రీ సత్య లయన్ కంటి హాస్పిటల్ వారు కంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినంతరం వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులచే చికిత్స,ఉచిత పరీక్షలు నిర్వహించుట, ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ప్రజలు సంఖ్యలో హాజరయి,వారి యొక్క సమస్యల నివారణ కోసం ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్య లయన్ కంటి హాస్పిటల్ స్వచ్ఛంద సంస్థ, జనహిత సేవ ట్రస్ట్,టేరాడేటా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో టీబీ ఉన్న



రోగులకు ప్రత్యేకంగా న్యూట్రిషన్ కిట్స్,గత కొద్ది రోజుల వర్షాలు,వరదలకి ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకి,వరద బాధితులకి, 250 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో శ్రీ సత్య లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ రోయూర్రు సురేష్,డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, పిఎసియస్ ఛైర్మన్ దుర్గ ప్రసాద్, జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రాములు, డిఎంహెచ్ఓ మురళీధర్, డాక్టర్ కవిత, సుశ్రుత పౌండేషన్ డాక్టర్ రవిందర్, డాక్టర్ శ్రీధర్ గౌడ్, డాక్టర్ కరుణాకర్, టేరాడేటా గణేష్, జనహిత చారిట్రబుల్ ట్రస్ట్ ఎస్ ఎన్ మూర్తి, డా. జ్యోతి, బొబ్బిలి శెట్టి రామకృష్ణ, డాక్టర్ జాటోత్ వేణు, డాక్టర్ రమేష్, డాక్టర్ నాగరాజు, దారావత్ బాలు, డాక్టర్ల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆశ, ఏఎన్ఎం నర్సులు,గార్ల మండల నాయకులు, ప్రముఖులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అక్క కనబడుటలేదని తమ్ముడు పిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



అక్క కనబడుటలేదని తమ్ముడు పిర్యాదు చేసిన ఘటన వెలువు చూసింది. మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి. మాక్లూర్ కేంద్రానికి చెందన తెనుగు అమ్మాయి బర్త గంగాధర్. వయస్సు 68 సంవత్సరాల మహిళ, మతిస్థిమితం సరిగలేక తేది 11 -09 -2024. ఉదయం 7:00 గంటలకు ఇంటినుండి బయటకువెల్లి, కనబడుటలేదని బంధువుల ఇండ్లలోవెతికిన ఆచూకీ లభించలేదని, శనివారం అమ్మాయి తమ్ముడు మర్ల లక్ష్మన్,మాక్లూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడని, కేసునమోదుచేసి దర్యాపు చేపడుతున్నామని ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు

## తుంగతుర్తి లో ఘనంగా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా జరపడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దామోదర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంకూరి రమేష్,అక్కినపల్లి రాములు,పెద్దబో యిన అజయ్, పెండెం రామ్మూర్తి,వెంకన్న,మరికంటి అశోక్, బొంకూరి రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు
సాయుధపోరాటస్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేపట్టాలి.

## కేజీబీవీ పాఠశాల విద్యార్థిని భవనం పై నుండి దూకి ఆత్మహత్యాయత్నం

**గాయాలపాలై కాలు విరిగి ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థిని**

**ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పిన జిల్లా విద్యాధికారి శ్రావణ్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)






సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని గీతిక భవనంపై దూకి గాయాలైన ఘటనపై విచారణ జరుగుతుంది. శనివారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి సూర్యాపేట జిల్లా ఇన్చార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రవణ్ కుమార్ ఘటనపై పరిశీలించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏ.ఎన్.ఎం ఆకారపు వెంకటమ్మను, ఎస్ ఓ కే తేజశ్రీ ని,క్లాస్ టీచర్ నాగమణి ని,విచారించారు. వారు ఇచ్చిన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ ఘటనపై పూర్తి విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జ్ విద్యాశాఖ అధికారి శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.సి.డి.ఓ పూలన్ మండల విద్యాధికారి రాములు నాయక్ ఉన్నారు. ఘటనపై జిల్లా కాంగ్రెస్ నాయకులు పచ్చిపాల వెంకన్న, వల్లపు రమేష్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## వ్యాసరచనలో శ్రీ ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

టాటా సంస్థ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. టాటా బిల్డింగ్ ఇండియా సంస్థ విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు 'స్మార్ట్ ఇండియా నిర్మాణంలో యువత పాత్ర ' అనే అంశంపై దేశవ్యాప్తంగా పలు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఇటీవల నిర్వహించారు. ఈ పోటీల్లో సీనియర్స్ విభాగంలో నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థులు గుంటి గణేష్ (10వ తరగతి) దూబ నందిని, బైరు సాయి పూజలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. జూనియర్స్ విభాగంలో 8వ తరగతి చదువుతున్న మంద నిరోష, ఏడవ తరగతి చదువుతున్న కొదమ సింహం శ్రీహర్ష, నున్నా రుషితలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో టాటా సంస్థ ప్రతినిధులు తుమ్మారపు భార్గవ్, సోమిరెడ్డిలు విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు గంగుల ప్రశాంతి, బోళ్ళ రేణుక, గోపీచంద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా అక్కల రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా మంచిర్యాల పట్టణానికి చెందిన అక్కల రమేష్ ను నియమితులయ్యారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ నియామక పత్రాన్ని రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీ లంతా సంఘటితంగా ఉద్యమాలు చేసి, డిమాండ్ల సాధనే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన అక్కల రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించిన సంఘం రాష్ట్ర, జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా పనిచేస్తానని, సంఘం ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు నిర్వహిస్తూ, బీసీ హక్కుల సాధనే లక్ష్యంగా పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గగ్గూరి సత్తయ్య, రాజన్న లు పాల్గొన్నారు.

## వేతనాల మినహాయింపు సమంజసం కాదు



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

కార్మికుల ప్రమేయం లేకుండా, వారిని సంప్రదించకుండా వరదల పేరుతో వేతనాలు నుండి ఒకరోజు వేతనాన్ని మినహాయించడం సమంజసం కాదని సింగరేణి రెవల్యూషన్ యూత్ సభ్యులు తెలిపారు. శనివారం ఏరియాలోని కేకే 5 గని పై రెవల్యూషన్ యూత్ ఆధ్వర్యంలో వేతనాల మినహాయింపు నిర్ణయానికి నిరసనగా కార్మికులచే సంతకాల సేకరణ నిర్వహించి, అనంతరం గని మేనేజర్ ప్రదీప్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెవల్యూషన్ యూత్ సభ్యులు మాట్లాడుతూ, ప్రకృతికి విరుద్ధంగా ప్రాణాలకు తెగించి, భూగర్భంలో పని చేస్తూ, దేశానికి వెలుగులు ఇస్తున్నామని, కష్టమైనా, ప్రతికూల వాతావరణం లో పనిచేసే తమ వేతనాల నుండి తమ ప్రమేయం లేకుండా వేతనాలు మినహాయించడం సమంజసం కాదని, ఇప్పటికైనా యాజమాన్యం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో అందరి కార్మికుల ఆర్థిక పరిస్థితి ఒకే విధంగా ఉండదని, చాలామంది కార్మికులు కుటుంబ పోషణ, పిల్లల చదువులకు లక్షల్లో ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. ఐటి మినహాయింపులు, కంపెనీ మినహాయింపులు పోను వచ్చిన జీతంతో కుటుంబాన్ని పోషించడమే కార్మికునికి కష్టంగా ఉందన్నారు. కార్మికుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, వేతనం మినహాయింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. వరదల వలన నష్టపోయిన బాధితులకు సహాయం చేసేందుకు సింగరేణి కార్మికులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని, వారిపై తమకు సైతం సానుభూతి ఉందని, వేతనం నుండి మినహాయింపు కాకుండా, సింగరేణి సహాయనిది పేరిట నిధి సేకరణ నిర్వహిస్తే, కార్మికులు తమ ఇష్టానుసారంగా తమవంతు సహాయం చేస్తారన్నారు. భవిష్యత్తులో కార్మిక సమస్యలపై పోరాటం చేయడానికి ఎల్లప్పుడూ రెవల్యూషన్ యూత్ ముందుంటుందని తెలిపారు.

## గాయత్రి హైస్కూల్లో గణేష్ మహరాజ్ నిమజ్జన యాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రం లోని గాయత్రి హైస్కూల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని ఆటపాటలతో నృత్యాలతో విద్యార్థులు టీచర్లు గణేశుని నిమజ్జనం వైభవంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ హాజరైనారు గాయత్రి యజమాన్యం మురళీధర్ రెడ్డి పాలకూర్ల వెంకటేష్ ప్రిన్సిపల్ అనురాధ బిక్షపతి సార్ కవితా మేడం దయాకర్ సార్ మల్లికార్జున్ జి రామా మేడం మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

నైజాం నిరంకుశపాలన అంతం కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటస్ఫూర్తిగా ప్రభుత్వ వ్యతిరేక ప్రజా ఉద్యమాలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. తెలంగాణ 7 6వవిలీన దినోత్సవాన్ని పురస్కరించుకుని చింతకాని మండలం ప్రొద్దుటూరులో తెలంగా ణ సాయుధ పోరాట యోధులు తాళ్ళపల్లి రాములునూపం వద్ద వారోత్సవాల్ని ఆయన ప్రారంభించారు. తొలత జెండా ఆవిష్కరించిన భాగం అమరవీరులకు నివాళులర్పించారు. అనం తరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాటి మహత్తర పోరాటాన్ని బీజీపీ హైజాక్ చేసేందుకు యత్నిస్తుండని, రాచరికానికి నిర్భాంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని ముస్లిం రాజు పై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుండాన్నారు. సాయుధపోరాటంతో నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన వారితో అన్ని వర్గాల వారు ప్రాణత్యాగం చేశారని బీజేపీ, ఎంబఎం గుర్తుంచుకోవాలన్నారు. కమ్యూనిస్టులు చేసిన వీరోచిత పోరాటలను తట్టుకోలేకే నైజాం రాజు హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సెప్టెంబర్ 17 అని సాయుధపోరాటానికి పిలుపు ఇచ్చిన రోజని పేర్కొన్నారు. నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో జమిందార్లు, నిజాం నిరంకుశపాలనకు ఎదురొడ్డి సుమారు పది లక్షల ఎకరాలు భూమిని షేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదే అన్నారు. నిజాం నిరంకుశపాలనలో మాతృభాషలో విద్యాభోదన నిషేదం, వెట్టిచాకిరి, నిరుద్యోగం, నిరక్ష్యరాస్యత వారిద్ర్యం ప్రజలను పట్టి పీడించాయని, అలాంటి పరిస్థితులే ప్రస్తుతం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయన్నారు. సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్ష్యాల సాధన దిశగా ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులువిహారి రవీంద్రబాబు, జుమ్ముల జితేండర్రెడ్డి, తాటి వెంకటేశ్వర్లుసింగు నర్సింహారావు, కోట రామాంజనేయులు ఎర్ర బాబు, పోటు కళావతి, లతాదేవి, శివరామకృష్ణ, పగడాల మల్లేష్ జిల్లా కౌన్సిల్సభ్యులు ఏనుగు గాంధీ, పగిడిపల్లి విను, కూచిపుడి రవి, మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు తాళ్ళపల్లి అజయ్ తుళ్ళూరి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి డీజే బాణాసంచా కు అనుమతి లేదు

**ఆదేశాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న**

టైమ్స్ అఫ్ వార్త-చంద్రుగొండ

గణేష్ నిమజ్జనానికి డీజే సాంగ్స్, బాణాసంచా కాల్చడానికి ఎలాంటి అనుమతులు లేవని చంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న తెలిపారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... డిజె సాంగ్స్, బాణాసంచా కాల్చడం ద్వారా వాటి నుంచి వచ్చే అధిక శబ్దానికి ఎంతోమందికి గుండెపోట్లకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని. దీనిని దృష్టిలో పెట్టుకొని హైకోర్టు రాష్ట్రంలో డీజే సాంగ్స్ కు, బాణాసంచా కాల్చడాన్ని నిషేధించిందన్నారు. కోర్టు ఆదేశాల మేరకు వినాయక నిమజ్జనం సమయంలో డిజె సాంగ్స్, కు బాణాసంచా కాల్చడానికి ఎలాంటి అనుమతులు లేవన్నారు. ఒకవేళ కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా డీజే సాంగ్స్ పెట్టిన, బాణాసంచా కాల్చిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, డీజే సిస్టంను , ఆ వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఆ కమిటీ సభ్యులు వారిపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గణేష్ నవరాత్రులను ప్రజలు సంతోషంగా జరుపుకున్నారని. నిమజ్జనాన్ని కూడా అదే భక్తి భావంతో సంతోషంగా జరుపుకోవాలని కోరారు.



TIMES OF VARTHA (15-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/15/2024 6:32 AM Page 7



# మహా గణాధిపతికి మహా నైవేద్యం







టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలోని ఎస్వీ టెంపుల్ ఏరియా ఓం శ్రీ వరసిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో శనివారం మహాగణాధిపతి కి మహా నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు 51 ప్రసాదాలు స్వామివారికి భక్తితో సమర్పించారు. అనంతరం మహిళలు భుక్యా సుశీల, మట్టపర్తి అన్నపూర్ణ ల ఆధ్వర్యంలో లలిత సహస్ర నామాలు పారాయణం చేశారు. అదే విధంగా మండలి ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలచే కుంకుమ పూజ మహోత్సవాన్ని నిర్వహించగా, మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మతసామరస్యానికి ప్రతికగా ప్రతి సంవత్సరం హిందూ, ముస్లిం, క్రిస్టియన్ లు అందరు కలిసి గణపతి నవరాత్రులు వేడుకలు నిర్వహించుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో మండలి నిర్వాహకులు జాడ క్రాంతికుమార్, ఎండి ఖాసీం, రాంసింగ్, మేకల సాయికుమార్, కిందింటి కుమార్, మేకల అరుణ్ కుమార్, భీమా గణేష్, రాజు శర్మ, వెంకటేష్, రేవంత్, సోను, అజిత్, విపిన్, మహిళలు, ఏరియా వాసులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం నాయకుడు కూన వెంకటేష్ గౌడ్ మృతి

**కూన వెంకటేష్ గౌడ్ పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన బండి రమేష్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలుగుదేశం నాయకుడు కూన వెంకటేష్ గౌడ్ మృతి తనకు వ్యక్తిగతంగా చాలా పెద్ద లోటని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ విచారణ వ్యక్తం చేశారు. శనివారం గాజుల రామారంలోని వెంకటేష్ గౌడ్ నివాసానికి వెళ్లిన బండి రమేష్ ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వెంకటేష్ గౌడ్ నిబద్ధతతో, నిజాయితీతో రాజకీయాలు నిర్వహించారని రమేష్ ఈ సందర్భంగా కొనియాడారు.

## గుర్తుతెలియని వాహనం బైక్‌ను ఢీకొని మహిళ మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



హాస్టల్ లో ఉంటున్న తమ పిల్లలను కలవడానికి బైక్ పై వెళుతున్న దంపతులను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో బైక్ పై నుండి పడి ఓమహిళ మృతి చెందిన ఘటన నిజామాబాద్6వ టౌన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి...నవిపేట్ మండలం కోస్లి గ్రామానికి చెందిన మ్యాతారి సంగీత (45) తన భర్త తో కలిసి హాస్టల్ లో ఉంటున్న పిల్లలను కలిసేందుకు బైక్ పై వెళుతుండగా 6వ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ఎన్ ఫంక్షన్ హాల్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లడంతో బైకుపై నుండి మహిళ పడి అక్కడికక్కడే మృతి చెందింది.సమాచారం అందుకున్న 6వ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శవాన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు 6 టౌన్ ఎస్సై వెంకట్రావు తెలిపారు.

## మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలి

**నామినేటెడ్ పదవుల్లోను మాదిగలకు ప్రాదాన్యత కల్పించాలి**

**మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ**

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలి. నామినేటెడ్ పదవులలో మాదిగలకు అధిక ప్రాదాన్యత కల్పించాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అద్యక్షులు మైస ఉపేందర్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండ జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధనలో అత్యధికంగా మాదిగలు పాల్గొని, రాష్ట్రం సాధించడంలో ముఖ్యపాత్ర పోషించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మాదిగల కృషి వెలకట్టలేనిది. అందుకు ప్రభుత్వం మాదిగలను గుర్తించి, ముఖ్యమంత్రి మాదిగలకు, మాదిగజాతి పురోభివృద్ధికి తోడ్పడాలన్నారు. గత ప్రభుత్వాలు మాదిగలను విస్మరించి తగిన ఫలితాలను పొందారన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో మాదిగలకు అధిక ప్రాదాన్యత కల్పించి, పదవులను కేటాయించాలని మైస ఉపేందర్ మాదిగ విజ్ఞప్తి చేశారు.

## మూసాపేట్ వినాయకుడి మండపంలో ప్రత్యేక పూజ

**పాల్గొన్న టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ కార్యదర్శి కర్క నాగరాజు..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూసాపేట్ డివిజన్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు రాచమల్ల శేఖర్ గౌడ్ మిత్ర బృందం ఆహ్వానం మేరకు మూసాపేట్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి పూజ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్కనాగరాజు.

## ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రోజా దేవి రంగారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్ లోని రామకృష్ణ స్ట్రీట్, ఈనాడు కాలనీ, శ్రీరామ యూత్ అసోసియేషన్ సుమిత్ర నగర్, యువతరం యూత్ అసోసియేషన్ వెంకటేశ్వర నగర్ 35 బ్లాక్, బాలకృష్ణ నగర్, రామారావు నగర్, హనుమాన్ టెంపుల్ వెంకటేశ్వర నగర్ వీకర్ సెక్షన్, మల్లికార్జున వెల్ఫేర్ అసోసియేషన్ వెంకటేశ్వర నగర్, ఆంజనేయ స్వామి టెంపుల్ వెంకటేశ్వర నగర్, ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ త్రీ టెంపుల్స్, ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్, లలో ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపాల దగ్గర స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు భక్తులతో కలిసి వినాయకునికి పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు.

## బాలాజీనగర్ ప్రసన్నాంజనేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు.**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వినాయక నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ సేవాలాల్ నగర్ లోని ప్రసన్నాంజనేయ దేవాలయంలో శంకర్ నాయక్ ఆహ్వానం మేరకు వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం ఏం ఏ ఎల్ ఎల్ ఏం , బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్, శ్రీమతి ఖైలా, బోస్, పవన్, శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

**వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు పురందర్ రెడ్డి ఆహ్వానం మేరకు**

## గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన సీనియర్ పాత్రికేయుల బృందం..

**అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న పాత్రికేయుల బృందం...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వివేకానంద నగర్ ఆర్కే కాలనీలో ఏర్పాటు చేసిన గణ నాధుని సన్నిధానం లో శనివారం నిర్వహించిన అన్న దాన కార్యక్రమానికి కమిటీ ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ పాత్రికేయుల బృందం హాజరై గణనాధుని కి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది. కాలనీ అధ్యక్షులు పురందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆ గణనాధుని ఆశీస్సులు ప్రజలందరి పై ఉండి, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు పురందర్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు,మన తెలంగాణ జోనల్ ఇంచార్జి ఎల్లకొండ జయ కుమార్ గుప్త, పాత్రికేయులు, నర్సింహా, శ్రీరామ్, దేవా రెడ్డి, హరికృష్ణ, చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు...

## గణనాధునికి 8వ రోజు ప్రత్యేక పూజలు..

**సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు తెలియజేయాలి..సురభి రమేష్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు తెలియజేయాలని సురభి రమేష్ రావు అన్నారు. వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ ఆదిత్య నగర్ లోని జనని రెసిడెన్సీ అపార్ట్మెంట్ లో కొలువుదీరిన గణనాధునికి 8వ రోజు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సురభి రమేష్ రావు ఆయన సతీమణి లత చేతుల మీదగా 31మంది చిన్నారులను, పెద్దలను ఘనంగా శాలువాతో సత్కరించి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రమేష్ రావు మాట్లాడుతూ గణనాథుని విశిష్టత , మన సంస్కృతి సంప్రదాయలను చిన్న వయసులోనే మన పిల్లలకి తెలియజేయడంతో భవిష్యత్తు లో ఉత్తమ పౌరులుగా మారి దేశ అభివృద్ధి లో పాలు పంచుకుంటారని అభిప్రాయపడ్డారు. తొలి పూజను అందుకునే గణనాధుడు , ఈ పిల్లల ఆట పాటల్లో , చదువుల్లో తోడుగా ఆయన ఆశీస్సులు ఏళ్ల వేళల్లో వారికి రక్షణ గా ఉంటాయని ఆయన తెలిపారు.

## గణేష్ మండపంలో అన్న ప్రసాద వితరణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని నాలాపూర్ గ్రామంలో గల హనుమాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో శనివారం భక్తులకు, ప్రజలకు శనివారం అన్నప్రసాద వితరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలి నిర్వాహకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు కంభం మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పార్టీకి వీర విధేయుడైన కంభం నాగేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ చేరిన తర్వాత చికిత్స పొందుతూ మృతి చెందినారు. అందరితో కలివిడిగా ఉండే నాగేశ్వరావు మృతి పట్ల అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంతాపం తెలిపినారు.

## గల్ఫ్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు

(మొదటి పేజీ తరువాయి)..



ఎన్ఆర్ఐ సెల్ సూచించింది. దీనిని తెలంగాణ ఏర్పడిన రోజు జూన్ 2 ,2014 లేదా ఏరోజు తీసుకుంటే బాగుంటుందనే దానిపై చర్చించారు. మ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు పలు సలహాలు, సూచనలు చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... ఇప్పటికే తన వేములవాడ నియోజకవర్గానికి చెందిన గల్ఫ్‌లో మృతి చెందిన రెండు కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ నుంచి వారికి ఎక్స్‌గ్రేషియా అందజేశామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. రైతు భీమా మాదిరి గల్ఫ్ భీమా ఉండాలని సూచించారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో సింగపూర్ , మలేషియా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టీపీసీసీ ఎన్ఆర్ఐ కన్వీనర్ ఇమిగ్రేషన్ 1982 యాక్ట్‌లో గల్ఫ్ దేశాల్లో 18 దేశాలు ఉంటాయని అందులో సింగపూర్ లాంటి దేశాలు కూడా గల్ఫ్ కిందకు వస్తాయని గుర్తుచేశారు. తెలంగాణలో 150 ట్రేడ్ లైసెన్స్ మ్యాన్ పవర్ ఎక్స్‌పోర్ట్ కంపెనీలు ఉన్నాయని సెట్విన్, టాంటం, న్యాక్ లాంటి వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచిం చారు. ఏజెన్సీల పేరుతో మోసం జరుగుతుందని.. అలా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని అన్నారు. గల్ఫ్ కార్మికులు చనిపోతే శవం రావడానికి వారం రోజులకు పైగా పడుతుందని.. 48 గంటల్లో చనిపోయిన వ్యక్తి మృతదేహం తెలంగాణకు వచ్చేలా చూడాలని తెలిపారు. దేశంలో బెస్ట్ గల్ఫ్ పాలసీ కేరళ రాష్ట్రంలో ఉందని అక్కడ ఉన్న దానిని స్టడీ చేయాలని సూచించారు. కేరళలో జీడీపీ ప్రధానంగా గల్ఫ్ కార్మికుల ద్వారా వస్తోందని తెలంగాణ రాష్ట్రంలో కూడా జీడీపీ గల్ఫ్ కార్మికుల ద్వారా అభివృద్ధి జరగాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, రేకులపల్లి భూపతి రెడ్డి , కెఆర్ నాగరాజు , మేడిపల్లి సత్యం, వాకిటి శ్రీహరి ముదిరాజ్ ,సీడ్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కాంగ్రెస్ పార్టీ నేతలు వెలిచాల రాజేందర్ రావు , వినయ్ రెడ్డి ఎన్ఆర్ఐ సెల్ చైర్మన్ వినోద్ , తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం, 15-09-2024



# జాతీయ సమైక్యతకు హిందీ దోహద పడుతుంది డిఐఈఓ

### టెమ్రిస్ కళాశాల హిందీ భాషా దినోత్సవం వేడుకలో డిఐఈఓ

**టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:**



భారత దేశంలో విభిన్న భాషాప్రాంతాల మధ్య సమైక్యతకు, ప్రజల్లో జాతీయతా భావాన్ని పెంపొందించడానికి హిందీ దోహద పడుతుందని వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. శనివారం సెప్టెంబర్ 14న హిందీ భాషా దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట మైనారిటీ గురుకులంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు ఎంతగానో దోహద పడిందన్నారు. గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 343వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారన్నారు. అప్పటి నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 14న హిందీ భాషా దినోత్సవమును జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. భారతదేశంలో సుమారు 80 శాతం ప్రజలు హిందీ భాషను మాట్లాడి అర్థం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా హిందీ భాష దినోత్సవ ప్రాముఖ్యతను, నిత్యజీవితంలో హిందీ భాష ఏ విధంగా ఉపయోగపడుతుందో ఉదాహరణలతో వివరించారు. భారత ప్రధాని సైతం విశ్వగురుగా ఎన్ని దేశాలు తిరిగినా అక్కడ భారత వాణికి హిందీలోనే వివరిస్తున్నట్లు ప్రస్తావించారు.

హిందీ నేర్చుకున్నవారు ఉపాధ్యా యులుగా, అధ్యాపకులుగా, అనువాదకులుగా వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు. హిందీ అంతర్జాతీయ భాషగా ప్రాముఖ్యత సంతరించుకోవడం వల్ల అమెరికా, అస్ట్రేలియా తదితర దేశాల్లో ప్రవాస భారతీయులు సాంప్రదాయిక భాషగా పిల్లలకు తప్పక నేర్పిస్తున్నారని తెలిపారు. అంతర్జాలంలో హిందీ భాషకున్న ప్రాముఖ్యత వల్ల హిందీ నేర్చుకున్నవారికి మల్టీనేషనల్ కంపెనీలు సైతం అదనపు అర్హతగా ప్రాధాన్యత కల్పిస్తున్నాయని అన్నారు. అందువల్ల హిందీ నేర్చుకున్నవారికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో పలువురు హిందీ భాషా సేవకులను సన్మానించరు. ఈ కార్యక్ర మంలో టెమ్రిస్ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు డా.సరిత, సుచిత్ర మెరి, సౌజన్య, అనిత, సునీత, గౌస్ అజం, చక్రూ జా్, నసీం, రాజశేఖర్, షకీల్ శోభారాణి, శ్రీ విద్య, షబ్బీర్, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:**

మండలం రోజులు అయ్యప్పమాల ధరించి, భక్తిశ్రద్ధలతో స్వామీ వారిని పూజించి, స్వామి వారిని స్వామియే శరణమయ్యప్ప అంటూ శరనుగోశలతో అయ్యప్పను తలచుకుంటూ గురు స్వామీ సాయి సూచనలతో మండల దీక్షను పూర్తి చేసి శబరిమలకు పంథిని గ్రామ అయ్యప్ప స్వాములు బయలుదేరారు. సాయి గురుస్వామి అధ్యర్వంలో ఇరుముడి కట్టుకుని, ఆనందంగా శబరిమలకు ప్రయాణం సాగిస్తున్నారు. ఈ యాత్రలో అయ్యప్ప స్వాములు కొలిపాక రాజు, కళ్లేపు రాజు, మాదురి మల్లేశం, మాదురి ముకేశ్, కొలిపాక లింగమూర్తి, కొలిపాక అభినవ్, తుమ్మల మహిందర్, సమ్మెట రాజు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు నగదు బదలీనీ అమలు చేయాలి

### ప్రభుత్వం ఉచిత చేపపిల్లలను 100 శాతం పంపిణీ చేయాలి

### మత్స్యశాఖ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సొప్పరి సోమయ్య

**టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:**



మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వరంగల్ జిల్లా కార్యాలయంలో శనివారం జిల్లా అధ్యక్షుడు చొప్పరి సోమయ్య అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న 50శాతం చేప పిల్లల ఉచిత పంపిణి నిర్ణయాన్ని రద్దుచేసి, 100 శాతం ఉచిత చేప పిల్లలను అన్ని చెరువులలో పాత పద్ధతిలో పోసిన విధానమునే అమలుచేయాలని, ఈ విధానం సాధ్యం కాని పక్షంలో రైతుబంధు విధానం లాగా, నగదు బదిలీ చేయాలన్నారు. అదేవిధంగా పాత పద్ధతిలోనే సభ్యత్వాలు ఇవ్వాలని జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, ఆ తీర్మానంను రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ ప్రియాంక కు పంపించామని జిల్లా అధ్యక్షుడు సొప్పరి సోమయ్య తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యల సాధనకై కృషిచేస్తాం

### పిఆర్ టియు టిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ రెడ్డి

**టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:**




ఉపాధ్యాయ సమస్యల సాధనకై తమ సంఘం పనిచేస్తుందని పిఆర్ టియు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి తెలియజేశారు. శుక్రవారం పిఆర్ టియు వర్ధన్నపేట మండల విస్తృత స్థాయి సర్వసభ్య సమావేశమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అయన మాట్లాడుతూ....ఎన్నో ఏళ్లుగా పీఠముళ్లతో పెనవేసుకున్న ఏకీకృత సర్వీస్ రూళ్లను త్వరలో సాదించుకుంటామనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్, పెండింగ్ డిఎలు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ వంటి అనేకమైన సమస్యలున్నాయని, ప్రభుత్వంతో చర్చలతో వాటిని సాధించుకుంటామని, ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వంతో మెరుగైన పీఆర్సీ సాధించుకుంటామని తెలిపారు. కెజిబివి ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దుతో వేతనాలు వంటి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పదవీవిరమణ పొందిన ఉపాధ్యాయులు, పదోన్నతి పొందిన కార్యవర్గ సహచరులను మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనముగా సన్మానించారు. అనంతరం 2024-25, 2025-26 సంవత్సరాలకు గాను నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీలో అధ్యక్షులు నిమ్మ మనుజేందర్ రెడ్డి ఎస్ఏ (పిజికల్ సైన్స్) జెడ్పీహెచ్ఎస్ వర్ధన్నపేట, ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్ కుమార్ ఎస్ జిటీ ఎంపీపీఎస్ కుమ్మరిగూడెం, అసోసియేట్ అధ్యక్షులు తమ్మి దయాకర్ ఎస్ఏ (తెలుగు) జెడ్పీహెచ్ఎస్ చెన్నారం, ఉపాధ్యక్ష్యులు బొమ్మినేని జితేందర్ రెడ్డి ఎస్ఏ (పిజికల్ సైన్స్), మహిళా ఉపాధ్యక్షులు కూరాకుల సుజాత ఎస్ జీటీ ఎంపిపిఎస్ దమ్మన్నపేట, మహిళా కార్యదర్శి ధార భవాని ఎస్ఏ (పిజికల్ ఇడిఎన్) జెడ్పీహెచ్ఎస్ ఇల్లంద, కార్యదర్శి ఈ.స్వప్న సీఆర్టి కేజిబీవి ఇల్లంద నూతన కమిటిగా ఎన్నుకున్నారు. ఎలక్షన్ అధికారులుగా రవీందర్, రఘు, నితిన్ రెడ్డి వ్యవహరించారు.

# పాక్‌పై భారత్ ఘన విజయం

ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో భారత్ లీగ్ దశను అజేయంగా ముగిసింది. శనివారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత్ 21 గోల్స్ తేడాతో జయకేతనం ఎగుర వేసింది. ఈ టోర్నీలో భారత్‌కు ఇది వరుసగా ఐదో విజయం కావడం విశేషం. ఆరంభం నుంచే పోరు ఆసక్తికరంగా సాగింది. ఇటు భారత్ అటు పాకిస్థాన్ ఆటగాళు దూకుడుగా ఆడుతూ ముందుకు సాగారు. పాకిస్థాన్ 8వ నిమిషంలోనే గోల్ సాధించి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అహ్మద్ నదీమ్ ఈ గోల్ సాధించాడు. తర్వాత భారత్ అటాకింగ్ గేమ్‌తో స్కోరును సమం చేసేందుకు ప్రయత్నించింది. 13వ నిమిషంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ భారత్‌కు తొలి గోల్ అందించాడు. దీంతో స్కోరు 11తో సమమైంది. ఆ తర్వాత భారత్ మరింత దూకుడుగా ఆడింది. వరుస దాడులతో పాకిస్థాన్‌ను హడలెత్తించింది. ఇదే సమయంలో 19వ నిమిషంలో హర్మన్‌ప్రీత్ భారత్‌కు రెండో గోల్ సాధించి పెట్టాడు. తర్వాత కూడా భారత్ ఆధిపత్యం చెలాయించింది.

# విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పిడిఎస్‌యు

### పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కాంపాటి పృథ్వి, ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు

### పిడిఎస్‌యు 50 వసంతాల స్వర్ణోత్సవాల సదస్సు



**టైమ్స్ఆఫ్ వార్త-స్టేట్ బ్యూరో:**







భారత విద్యార్థి ఉద్యమాలకు పి.డి.ఎస్.యు. దిక్సూచిలా నిలిచిందని, 50 ఏళ్లలో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ, విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్య సాధన, సమసమాజ స్థాపనే ధ్యేయంగా పిడిఎస్ యు పోరాడిందని రాష్ట్ర సహాయ కార్యదర్శి కాంపాటి పృథ్వి, ఉపాధ్యక్షులు బి. నరసింహరావు తెలిపారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పి.డి.ఎస్.యు. 50 వసంతాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని జిల్లా నాయకులు భానోత్ నందీశ్వర్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంపాటి పృథ్వీ, బి.నరసింహారావులు మాట్లాడుతూ... నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో, కత్తుల వంతెనపై నెత్తుటి కవాతు చేసిన పి.డి.ఎస్.యు. 50 యేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎందరో విద్యార్థి రత్నాలైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, రంగవల్లి, చేరాలు, రమణయ్య, సాంబయ్యలు తమ వేడి నెత్తురును ధార పోశారని గుర్తు చేశారు. పిడియస్ యూ ఆవిర్భావం నాటినుండి అధిక ధరలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా, ఆశ్రిత పక్షపాతం, అవినీతికి వ్యతిరేకంగా, కుల వివక్షత, మతోన్మాదానికి వ్యతిరేకంగా, మహిళలపై దాడులు, సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై, పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ కై, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేపట్టిందనిన్నారు. ఈ క్రమంలో 50 ఏళ్ల తర్వాత కూడా భవిష్యత్ తరాలకు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తూ పిడిఎస్‌యు పోరాటాలను కొనసాగిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, సంఘటితంగా ఉద్యమించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు మహబూబాబాద్ జిల్లా నాయకులు బి.నరేందర్, రామ్ చరణ్, రవీందర్, గణేష్, లక్ష్మణ్, పి.డి.ఎస్.యు.పూర్వ రాష్ట్ర నాయకులు పైండ్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో సభ్యులు అవ్వండి.. వికసిత్ భారత్‌కు తోడ్పడండి..

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

**టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యక్రమ ప్రారంభోత్సవం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి అధ్యక్షతన సత్యం గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా సభ్యత్వ జిల్లా ఇన్చార్జి పొనుగోటి పాపారావు, జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, అరూరి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ... దేశ హితం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని కొనియాడారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీనీ, ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీనీ చూస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధినీ కుంటుపడేలా చేస్తున్నారని, 2047 వరకు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా చేయాలన్న లక్ష్యంతో ప్రధాని మోడీ పని చేస్తున్నారని వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. ఎందుకోసం తెలంగాణ కావాలని కోరుకున్నమో అది నెరవేరాలి అంటే బీజేపీ అధికారం లోకి రావడం అవసరమనన్నారు. ప్రధానమంత్రి నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. స్కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల నిరాశతో ఉన్నందున ఉత్సహంగా పార్టీ సభ్యులు అవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ జిల్లా సహ



ఇన్చార్జి పాపన్న, సభ్యత్వ జిల్లా ప్రమఖ్ కుసుమ సతీష్, ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు బన్న ప్రభాకర్, బిజెపి రాష్ట్ర నాయకులు జలగం రంజిత్ కుమార్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జెడ్పీటీసీ సునీత, కాజీపేట మండల ప్యాక్స్ చైర్మన్ వనం రెడ్డి, సభ్యత్వ నియోజకవర్గ సహ ప్రముఖ్ జడ సతీష్, మజ్జిగ జయపాల్ రెడ్డి, నియోజకవర్గ మండల, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన రామప్ప విద్యార్థులు

**టైమ్స్ఆఫ్ వార్త-హనుమకొండ:**



హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో బేస్ బాల్ ఈవెంట్ లో సెప్టెంబర్ 11వ తేదీన జరిగిన పోటీలలో రామప్ప కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతభను కనబరిచి, ఈ నెల 14వ తేదీన నిర్మల్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఇంటర్ మొదటి సంవత్సరానికి చెందిన సామ్యూల్, రాహుల్, శ్రీజ, శ్రీవల్లిలు ఎంపిక అయ్యారని రామప్ప జూనియర్ కళాశాల డైరెక్టర్ ఐలి కర్ణాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా, క్రీడా రంగంలో కూడా రాణించాలని, అందుకు మా కళాశాల ఎప్పుడూ ప్రోత్సహం ఇస్తుందని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ కోచ్ కమల్, వినోద్, పూర్ణచందర్, ఏవో సతీష్ కుమార్ పాల్గొని, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# హ్యాట్రిక్ విక్టరీతో ఆశీర్వదించండి

(మొదటి పేజీ తరువాయి)..



హర్యానాలో బీజేపీ ప్రభుత్వం పనితీరుతో పొరుగున ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ సర్కార్‌తో మోదీ పోల్చారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేసిందన్నారు. ఫలితంగా వేతనాల కోసం ప్రభుత్వ ఉద్యోగులు నిరసలకు దిగుతున్నారని అన్నారు. కాగా, హర్యానాలోని 90 అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 5న పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066